RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

PRAJA GONTHUKA NEWS

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సీ ఇన్చార్జులు, మండలాల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 154 పేజీలు: 08 బుధవారం19 నవంబర్2025

# అర్బన్ నక్సల్స్ నమ్మి ప్రాణాలు కోల్పోవద్దు

ప్రజా గొంతుక డెస్క్ మావోయిస్టులారా... అర్బన్ నక్సల్స్ నమ్మి ప్రాణాలు కోల్పోవద్దు అనికేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు.అర్బన్ నక్సల్స్ పట్టణాల్లో జల్సా చేస్తున్నారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా పైరవీలు చేసుకుంటూ ఆస్తులు పోగేసుకుంటున్నారు. వాళ్ల మాటలు నమ్మి అమాయక పేదలు తుపాకీ పట్టి అడవుల్లో తిండి తిప్పలు లేక తిరుగుతున్నారు. మావోయిస్టుల చావుకు అర్బన్ నక్సల్స్ కారకులు. నక్సల్స్ కు సపోర్ట్ చేసిన అర్బన్ నక్సల్స్ ద్రోహులు. తక్షణమే తుపాకీ వీడి జన జీవన స్రవంతిలో కలవండి. మీకు మరో 4 నెలలు మాత్రమే గడువు. వచ్చేమార్చి నాటికి మావోయిజాన్ని అంతం చేసి తీరుతాం' అని హెచ్చరించారు.





# మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ

ప్రజా గొంతుక డెస్క్ ఏపీ ఇంటెలిజెన్స్ చీఫ్ మహేష్ చంద్ర లడ్డా మీడియా సమావేశం నిర్వహించారు. మావోయిస్టుల అగ్ర నేతల్లో ఒకరైన హిడ్మా మృతి చెందినట్లు తెలిపారు.మావోయిస్టుల కార్యకలాపాలపై గట్టి నిఘా ఉంచామన్నారు. రెండు రోజుల క్రితమే మావోయిస్టు నేతలు ఏపీలోకి ప్రవేశించడానికి ప్రయత్నిస్తున్నారని పక్కా సమాచారం రావడంతో కాల్పులు జరిపినట్లు తెలిపారు.

# వాట్సాప్ లో "మీసేవ"సేవలు..

ప్రజా గొంతుక డెస్క్ వాట్సాప్ మీసేవ సర్వీసులను(మీ సేవ సర్వీసెస్ ఆన్ వాట్సాప్) బంజారాహిల్స్ లోని తాజ్ కృష్ణలో మంత్రి శ్రీధర్ బాబు లాంఛనంగా ప్రారంభించారు.38 ప్రభుత్వ విభాగాలకు చెందిన 580కి పైగా మీ సేవా సర్వీసులను వాట్సాప్ ద్వారా పొందే విధంగా ఏర్పాట్లు చేశారు. మెటా, మీ సేవ సంయుక్త భాగస్వామ్యంతో ఈ సౌకర్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. మీ సేవ సెంటర్స్ చుట్టూ తిరిగే పని లేకుండా సేవలను సులభతరం చేసింది తెలంగాణ ప్రభుత్వం..



# శబరిమలకు పోటెత్తిన భక్తులు

ప్రజా గొంతుక డెస్క్ శబరిమల అయ్యప్ప ఆలయానికి భక్తులు పోటెత్తుతున్నారు. మంగళవారం దాదాపు 2 లక్షల భక్తులు రావడంతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. పంబా నుంచి సన్నిధానం వరకూ దారి పొడవునా భక్తులు బారులుతీరారు.రద్దీని అదుపు చేయడానికి ఏర్పాటుచేసిన బ్యారికేడ్లపైకి చాలామంది ఎక్కగా, వీరిని నియంత్రించడంలో పోలీసులు పూర్తిగా విఫలమయ్యారు. శబరిమలకు ఇంత పెద్దసంఖ్యలో భక్తులు రావడాన్ని ఇప్పటివరకూ చూడలేదని ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు (టీడీబీ) అధ్యక్షుడు కె. జయకుమార్ అన్నారు





# అతి పెద్ద పొరపాటు చేసిన టీఆర్ఎస్ పార్టీ

ప్రజా గొంతుక డెస్క్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులను దూరం చేసుకోవడం పెద్ద తప్పిదమని కవిత స్పష్టం చేశారు. 'సీనియర్ నాయకుడు తుమ్మల నాగేశ్వరరావును బీఆర్ఎస్ వదులుకోవడమే అతి పెద్ద పొరపాటు' అని వ్యాఖ్యానించారు. కేసీఆర్ లాంటి రాజకీయ అనుభవజ్ఞులే ఇటువంటి తప్పులు చేయడం ఆశ్చర్యకరమని, అనుభవజ్ఞులైన నేతలను వదులుకోవడం వల్ల రాష్ట్రవ్యాప్తంగా పార్టీ నుంచి చాలా మంది వెళ్లిపోతున్నారనే భావన నెలకొందని ఆమె అన్నారు. తుమ్మల లాంటి నేతనే కాపాడుకోలేని పార్టీ, ఇతరుల పరిస్థితి ఏంటని బీఆర్ఎస్‌లో ఉన్నవారు ఆలోచిస్తున్నారని కవిత పేర్కొన్నారు.

## ఫిట్ నెస్ ఫీజులు 10 రెట్లు పెంపు..!

ప్రజా గొంతుక డెస్క్ దేశవ్యాప్తంగా వాహనదారులకు కేంద్రం ఇవాళ భారీ షాక్ ఇచ్చింది. వాహనాల ఫిట్ నెస్ ఫీజుల్ని భారీగా పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకుకేంద్రరవాణామంత్రిత్వశాఖ ఉత్తర్వులు జారీ చేసింది.దీని ప్రకారం వివిధ కేటగిరీల్లో ఫీజుల్ని దాదాపు 10 రెట్ల వరకూ పెంచేశారు. దీంతో ఇకపై వాహనాల ఫిట్ నెస్ టెస్టులు భారం కాబోతున్నాయి.



# బనకచర్లకు అనుమతులివ్వొద్దు

ప్రజా గొంతుక డెస్క్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్లాన్ చేస్తున్న పోలవరం- బనకచర్ల ప్రాజెక్టుకు తాము వ్యతిరేకమని, ఈ ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వొద్దని.. తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.. కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను కోరారు



# 2015 గ్రూప్-2 ఫలితాలు రద్దు

ప్రజా గొంతుక డెస్క్ 2015 గ్రూప్ 2 పరీక్షపై తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. సెలక్షన్ లిస్ట్‌ను రద్దు చేసింది. టీజీపీఎస్సీని 8 వారాల్లో కొత్త తుది జాబితా విడుదల చేయాలని ఆదేశించింది.2015లో విడుదలైన గ్రూప్-2 నోటిఫికేషన్‌కు సంబంధించిన కేసులో తెలంగాణ హైకోర్టు మంగళవారం కీలక తీర్పు వెలువరించింది.

TELANGANA STATE PUBLIC SERVICE COMMISSION
తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం19 నవంబర్2025




## అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించిన ఎం డి

# ఆర్ ఫౌండేషన్ అంత్యక్రియలకు

### ఆర్థిక సహకారం అందించిన మాదిరి ప్రిథ్వీరాజ్

ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 18 అనాధగా చివరి ప్రయాణం కూడా ఒంటరిగా అయ్యే పరిస్థితిలో ఉన్న వ్యక్తికి తనే కుటుంబ సభ్యుడిలా మారి గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించిన ఎం డి ఆర్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ మధు ముత్తంగి ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొని చనిపోయిన అతనికి సంబంధించిన వారు ఎవరు రాకపోవడంతో ఆస్పత్రి నుండి స్వయంగా తీసుకెళ్లి అన్ని మానవత్వ పరమైన కర్మకాండలు చేసి అంతిమ సంస్కారాలు నిర్వహించడం జరిగింది సమాజంలో తమ పని తమ జీవితాలకే పరిమితమైపోయే ఈ రోజుల్లో ఇతరుల కోసం ఇలా ముందుకు వచ్చి చేయూతనిచ్చే మనుషులు చాలా అరుదు ఎం డి ఆర్ ఫౌండేషన్ చేసే సేవా భావం కరుణమానవత్వం ప్రతీ ఒక్కరికి ప్రేరణ ఇలాంటి సేవలు సమాజాన్ని మరింత మంచిదిగా మార్చుతాయని పలువురు అభిప్రాయపడ్డారు



## నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం ఇసుక బావి

# మల్లన్న దేవాలయం ఆవరణలో నూతన గదుల

### నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జి ఎం ఆర్

ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 18 అమీన్పూర్ నూతన దేవాలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు ఆదివారం ఉదయం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ ఇసుక బావిలో గల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున మల్లన్న స్వామి దేవాలయం ఆవరణలో నూతనంగా నిర్మించ తలపెట్టిన గదులు మరియు షెడ్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి తులసి రెడ్డి దామోదర్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# బడుగు బలహీన వర్గాల కళను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ ది



చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) ప్రజా పాలనలో పేదవాడికి రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇల్లు మరియు ఉచిత కరెంటు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదని మాజీ మార్కెట్ డైరెక్టర్ బక్క నరసింహ అన్నారు. చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామ కాంగ్రెస్ పార్టీమాజీ మార్కెట్ డైరెక్టర్ మరియు బ్లాక్ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బక్క నరసింహులు మాట్లాడుతూ పేదలకు రేషన్ కార్డులు, సన్న బియ్యం, మరియు ఇందిరమ్మ ఇల్లు కల నెరవేర్చిన ఘనత బడుగు బలహీన వర్గాల ఆశలు నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలనదే గ్రామ ప్రజలు, మండల ప్రజలు ఆనందంగా ఉన్నారని తెలియజేశారు

# నూతనవధూవరులన ఆశీర్వదించిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) వలిగొండ మండల కేంద్రంలోని ముద్దాపురం క్రాస్ రోడ్ లో ఉన్న శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఫంక్షన్ హాల్లో జరిగిన వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సామరాం రెడ్డి కుమారుడి వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.

# వానరానికి వైద్య పరీక్షలు

### చేయించిన కానిస్టేబుల్ తేజావత్ నరేష్..



ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు తల్లాడ పోలీస్ స్టేషన్ సమీపంలో వానరాలు గుంపుగా ఏర్పడి ఒకదానిపై మరొకటి దాడి చేసుకున్నాయి. ఈ ఘటనలో ఓ వానరానికి తీవ్ర గాయాలు కావటంతో రక్తం కారుతుంది. ఈ విషయాన్ని గమనించిన తల్లాడ పోలీస్ కానిస్టేబుల్ తేజావత్ నరేష్ వెంటనే గాయపడిన వానరానికి వైద్య పరీక్షలు చేయించారు. రెండు చేతులతో వానరాన్ని ఎత్తుకొని వైద్య పరీక్షలు చేయించారు. రక్తం బయటికి రాకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో పరికరాల ద్వారా చేతికి కట్టు గట్టి రక్తస్రావం జరగకుండా కాపాడారు. అనంతరం వానరానికి పండ్లు, ఫలాలు ఆయనే స్వయంగా తినిపించారు. దీంతో యధావిధిగా వానరం తన దారిన వెళ్ళిపోయింది. వానరానికి సపర్యాలు చేసిన కానిస్టేబుల్ నరేష్ ను పలువురు అభినందించారు.

# చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు కొమ్మినేని వెంకటేశ్వర్లు, పొన్నం కృష్ణయ్య..




ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన పిన్ని హరీష్, నవ్య దంపతుల కుమార్తె ధన్వి దాక్షిత అన్నప్రాసన్న వేడుక మంగళవారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్మినేని వెంకటేశ్వర్లు(కె.వి), పొన్నం కృష్ణయ్య హాజరై చిన్నారికి అక్షింతలు వేసి దీవించారు. నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గోపాలపేట మాజీ సర్పంచ్ నల్లమోతు మోహన్ రావు, టిడిపి నాయకులు కూచిపూడి వెంకటేశ్వరరావు, సిపిఎం నాయకులు పులి వెంకట నరసయ్య, సూదా హనుమంతరావు, యుగంధర్, కందుల నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ఆంజనేయ స్వామి గుడి లోఅయ్యప్ప విరుముడి పూజా కార్యక్రమం

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకినరసింహారావు సత్తుపల్లి ఆంజనేయ స్వామి గుడిలో విరివాడ భూషణం, విరివాడ అజయ్ గారు మరియు వారి పీఠం స్వాముల అయ్యప్ప విరుముడి పూజా కార్యక్రమం లో పాల్గొన్న... రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఈ కార్యక్రమం లో సత్తుపల్లి %ూవీఎ% చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు కమల్ పాషా, జక్కంపూడి కిషోర్,రామప్పారావు, స్వాములు, సత్తుపల్లి పట్టణం, మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్, సత్తుపల్లి పట్టణం, మండలం, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.....

# యువత మారక ద్రవ్యాల బారిన పడకుండా ఉండాలి....



దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉందిహాలియా మున్సిపాలిటీ కమీషనర్.... ఎం రామదుర్గారెడ్డిప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ షేక్ షాకీర్: హాలియా: నవంబర్:18నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ కమిషనర్ మందడి. రామదుర్గా రెడ్డి ఆధ్వర్యంలో నషా ముక్త భారత్ అభియాన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కేంద్ర సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల మేరకు దేశాన్ని మాదక ద్రవ్యాల బెడద నుండి దూరంగా ఉంచి డ్రగ్స్ ముక్త భారత్ గా తీర్చిదిద్దడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు కూడా విద్యార్థులకు డ్రగ్స్ వాడితే వాటి వల్ల వచ్చే అనర్థాలను గురించి అవగాహన కలిగించి ప్రతిజ్ఞ చేయించడం జరిగిందిఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, ఎస్ హెచ్ జీ ఆర్పీలు మరియు టైం స్కూల్ విద్యార్థులు పాల్గొని మున్సిపల్ ఆఫీస్ నుండి హాలియా సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు.ర్యాలీ అనంతరం, పాల్గొన్న వారందరికీ మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉంటుందని, ముఖ్యంగా25 సంవత్సరాల లోపు ఉన్న యువత డ్రగ్స్ బారిన పడకుండా సమాజం అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ కొనుగోలు, అమ్మకం, వినియోగం మరియు అక్రమ రవాణా వంటి అంశాలను గుర్తించిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారమివ్వాలని సూచించారు.అదేవిధంగా,డ్రగ్స్‌కు బారినపడిన వారిని పునరావాసం కోసం ప్రభుత్వము అందిస్తున్న డ్రగ్ డీ అడిక్షన్ టోల్ ఫ్రీ నంబర్ 14446 ను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.మాదక ద్రవ్యాల రహిత సమాజ నిర్మాణమే నషా ముక్త భారత్ అభియాన్ ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలోపర్యావరణ ఇంజనీర్ రవికుమార్టి ఎం సి శ్రీమతి పద్మ జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్,ఐసిడిఎస్ సూపర్వైజర్స్ సరిత, రమాదేవి,జూనియర్ కాలేజీ లెక్చరర్స్, అంగన్వాడీ టీచర్స్ మరియు మున్సిపల్ సిబ్బంది.ఎస్ హెచ్ జీ ఆర్పీలు టైం స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# అండర్ 17 బాల బాలికల ఖో ఖో టోర్నమెంట్ కం సెలక్షన్స్ ప్రారంభం



చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) 69 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పోటీలను పురస్కరించుకొని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి ఆధ్వర్యంలో ఉమ్మడి నల్గొండ(యాదాద్రి భువనగిరి, సూర్యాపేట, నల్గొండ) జిల్లా స్థాయి టోర్నమెంట్ కం సెలక్షన్స్ ని జిల్లా విద్యాశాఖాధికారి కందుల సత్యనారాయణ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా డిఈఓ మాట్లాడుతూ క్రీడలు అనేవి శారీరక మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి కనుక ప్రతి విద్యార్థి క్రీడలతో పాటు చదువును ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం చేయకుండా చదువు ను ఆటలను సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలని కోరారు ఈ సందర్భంగా చౌటుప్పల్ మండల విద్యాశాఖాధికారి ఈ గురువరావు ఎస్ జి ఎఫ్ ఐ సెక్రెటరీ యాదాద్రి భువనగిరి కే దశరథ్ రెడ్డి జెడ్పి ఎచ్ ఎస్ పంతంగి జి ఎచ్ ఎం సత్యనారాయణ తెలంగాణ ఖోఖో అసోసియేషన్ సెక్రెటరీ కృష్ణమూర్తి గారు,టోర్నమెంట్ ఆర్గనైసింగ్ సెక్రటరీ పి కృష్ణమూర్తి, మరియువ్యాయమ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



# కొండగట్టు అంజన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు

ప్రజా గొంతుక/ మల్యాల నవంబర్ 18 మల్యాల మండలం ముత్యంపేట పరిధిలోని కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానం ఆలయానికి భక్తులు పోటెత్తారు మంగళవారం ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు వచ్చారు బేతాళ స్వామి ఆలయం రామాలయం దర్శించుకుని మొక్కులు చెల్లించారు. భక్తులు లడ్డూ ప్రసాదం కౌంటర్ దగ్గర అధిక సంఖ్యలో భక్తులు క్యూ కట్టారు ఆలయ అర్చకులు స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు ఆలయ అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు పర్యవేక్షిస్తున్నారు



# అకాల వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి.

సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి:(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): అకాల వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు. మంగళవారం చండూరు మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అకాల వర్షాలతో పత్తి పంట వేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారని, తేమతో సంబంధం లేకుండా కొనుగోలు చేయాలని, వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 30 వేల చొప్పున నష్టపరిహారం అందించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.వరి పంట వేసిన రైతులు అకాల వర్షాలకు మార్కెట్లో తడిసి ముద్దయి మొలకెత్తిన వరి ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పత్తి పంటకు ప్రస్తుత మద్దతు ధర రూ. 8810 ఉండగా, వ్యాపారులు కేవలం రూ.6 వేల నుంచి 6300 రూపాయలకు కొనుగోలు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతు పత్తి పంటను అమ్ముకుందామనుకుంటే కపాస్ కిసాన్ యాప్ లో ఎకరానికి 7 క్వింటాలు మాత్రమే బుక్ అవుతుందని, ఎడతెరపి లేకుండా కురిసిన వర్షాలకు వరి ధాన్యం, పత్తి పంట రైతులు తీవ్రంగా నష్టపోయారని వారిని ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపైనే ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల ముందు ప్రజలకి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ, సిపిఎం సీనియర్ నాయకులు చిట్టి మల్ల లింగయ్య, వెంకటేశం, నరసింహ, వెంకన్న, స్వామి, తదితరులు పాల్గొన్నారు.



# టీ. బి రహిత మర్రిగూడ మండలంలో పోలీస్ సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ). మర్రిగూడ మండల కేంద్రంలో టిబి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మర్రిగూడ పీ.హెచ్.సి డాక్టర్ శాలిని మేడం మరియు స్థానిక ఎస్సై మునగాల కృష్ణారెడ్డి కోరారు. జిల్లా క్షయ నివారణ కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశానుసారం ప్రకారంమర్రిగూడ మండల ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి, పోలీసు సిబ్బందికి స్క్రీనింగ్ చేసి, చెస్ట్ ఎక్స్రే, రక్త పరీక్షలు ,నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా ముఖ్యంగా బీపీ, మూత్ర విసర్జన,షుగర్, కోవిడ్, టీబి పరీక్షలు తప్పకుండా చేయించుకోవాలి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శాలిని మేడం గారు, ఎస్సై కృష్ణారెడ్డి గారు, ఎస్ టి ఎస్ సైదులు గారు, టీబీ నోడల్ సూపర్వైజర్ జె ప్రేమ్ కుమార్ గారు, ఎల్ .టి బాల నాగరాజు గారు, ఎక్స్రే టెక్నీషియన్ ఎం.డి అజీజ్ గారు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రంలో సివిల్ సప్లై బి ఎం.గోపి కృష్ణ ఆకస్మికంగా తనిఖీ.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మర్రిగూడ మండల కేంద్రంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సివిల్ సప్లై బి ఎం. గోపికృష్ణ మంగళవారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన ధాన్యాన్ని పరిశీలించి ప్యాడి క్లీనర్, పనితీరును గమనించారు. ఇప్పటివరకు కేంద్రానికి వచ్చిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకుని రికార్డులను క్షుణంగా తనిఖీ చేశారు. రైతుల తెచ్చిన ధాన్యం వివరాలను తప్పనిసరిగా రికార్డులో నమోదు చేయాలని సెంటర్ ఇన్చార్జిను ఆయన ఆదేశించారు.



# ఉచిత కంటిపొర వైద్య శిబిరం విజయవంతం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట టౌన్ :- లింగాల మండల కేంద్రంలో అనూష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత అండపల్లి జలంధర్ రెడ్డి సహకారంతో శంకర నేత్రాలయం, చెన్నై వారి సౌజన్యంతో ఈ నెల 9వ తేదీ నుంచి 18వ తేదీ వరకు నిర్వహించిన ఉచిత కంటిపొర వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది.కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రజల కోసం ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో దాదాపు 1000 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, పరీక్షల అనంతరం అవసరమైన 85 మంది రోగులకు కంటి పొర శస్త్రచికిత్సలు చేపట్టారు. శస్త్రచికిత్స చేయించుకున్న వారికి అద్దాలు, అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జలంధర్ రెడ్డి సోదరుడు రామకృష్ణా రెడ్డి హాజరై ఆపరేషన్ చేయించుకున్న వారికి అద్దాలు, మందులు అందజేశారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో సహకరించిన లింగాల మండల ప్రజలకు నిర్వాహకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా గోవర్ధన రెడ్డి, శంకర్, శంకర నేత్రాలయ కోఆర్డినేటర్ రాజు, డాక్టర్ బన్సాల్, రేణయ్య ,రామచందర్, జగన్, రామాంజనేయులు, శీను, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# టీక్యాతండలో శ్రీ పంచముకి ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :- నూతనకల్ మండలంలోని టీక్యాతండ గ్రామంలో మంగళవారం శ్రీ పంచముకి ఆంజనేయస్వామికి భక్తులు ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్, అయ్యప్ప మాలాధారణ స్వాముల సమక్షంలో ఆలయంలో ప్రత్యేక భోగ్ బండార్ కార్యక్రమం చేపట్టారు. ఆలయ ప్రాంగణం "ఓం ఆంజనేయాయ నమః" మంత్రోచ్చారణలతో మార్మోగింది. భక్తులు 108 సార్లు జపం నిర్వహించగా, హనుమాన్ చాలీసా పారాయణం చేస్తూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు.ఈ సందర్భంగా స్వాములు లావుడ్యా సుధాకర్ (జాని) గురుస్వామి, పాతులోతు నాగు నాయక్ స్వామి, రమావత్ నాగు స్వామి మాట్లాడుతూ, "స్వాములు 41 రోజుల దీక్షను ఎంతో నిష్ఠ, కఠోర నియమాలతో కొనసాగిస్తున్నారు" అన్నారు. గ్రామంలో పంచముఖి హనుమాన్ ఆలయం ఉండటం వల్ల చెడు శక్తుల నుండి గ్రామ ప్రజలకు రక్షణ లభిస్తోందని పేర్కొన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్వాములు రాజేష్, కార్తీక్, దిలీప్, సాయి, మల్సూర్, మనోహర్, కిషోర్, చిరు, దినేష్, సతీష్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంటులో రాజ్యాంగ సవరణ బిల్లు ప్రవేశపెట్టాలని ప్రధాని మోడీ కి బహిరంగ లేఖ



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా కేంద్రంలో మంగళవారం బాయ్స్. జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ బిల్లు రాజ్యాంగ సవరణ కోసం పార్లమెంట్లో ప్రవేశపెట్టి రాజ్యాంగ సవరణ చేసి 42% రిజర్వేషన్ల కు రాజ్యాంగం బద్దంగా చేయాలని బాయ్స్ హై స్కూల్ గ్రౌండ్ లో. ప్రధాని మోడీ.కి బహిరంగ లేఖ విడుదల చేసినారు అనంతరం వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు 130 అనంతరం వారుసార్లు రాజ్యాంగ సవరణలు చేశారు అలాగే ఏ ఉద్యమం లేకుండానే అగ్రకులాలకు భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 103ను ఐదు రోజుల్లో సవరణ చేసి 10% ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు కల్పించిన కేంద్ర ప్రభుత్వం 40 సంవత్సరాలుగా బీసీలకు విద్యా ఉద్యోగ స్థానిక సంస్థలు చట్టసభలలో రిజర్వేషన్లు కల్పించాలని ఉద్యమాలు చేస్తున్న బీసీలకు ప్రజాస్వామ్య వాటా ఇవ్వకపోవడం బాధాకరం ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం బీసీల న్యాయమైన డిమాండ్ ను గుర్తించి 42 శాతం రిజర్వేషన్లపై రాజ్యాంగ సవరణ చేసి బిజెపి బీసీల పక్షాన నిలబడాలని కోరుకుంటున్నాం లేనిపక్షంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించినారు ఈ కార్యక్రమంలోగుమ్మల శ్రీనివాస్, గజెల్లి వెంకటయ్య, అందే సంతోష్ బాబు ఏదునూరి రమేష్ , మంచర్ల సదానందం, చంద్రమౌళి, అంకం సతీష్, శాఖ పురం భీమాసేన్, పెద్దపెల్లి సూరయ్య, నియాజ్, దొమ్మటి అర్జున్, జి సంతోష్, కరే లచ్చన్న తదితరులు పాల్గొన్నారు

# వడ్డెర జై జై వడ్డెర దేవరకొండ నియోజకవర్గం ఏర్పాటు పూర్తి అయిపోయింది



ప్రజా గొంతుక నవంబరు 18 డివిజన్ రిపోర్టర్ దేవరకొండ జిల్లా నల్గొండ నియోజకవర్గంలోని గుండ్లపల్లి మండలం నేరేడు బొమ్మ మండలం చందంపేట మండలం దేవరకొండ మండలం పీఏ పల్లి మండలం చింతపల్లి మండలం గుడిపల్లి మండలం ఈ ఒక్క మండలాలు నూతన కమిటీలు ఏర్పాటు చేయబోతున్నాను నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం వడ్డెర సంఘం అధ్యక్షులు శ్రీ ఇరగ దిండ్ల కృష్ణ ఆధ్వర్యంలో జరుగుచున్నది ఈ యొక్క కమిటీలు పూర్తి అయిన తర్వాత దేవరకొండ పట్టణంలో స్వాతంత్ర సమరయోధులు వడ్డెర ఓబన్న విగ్రహావిష్కరణ ఏర్పాటు చేయబోతున్నాము కాబట్టి అన్ని మండలాల వడ్డెర కులస్తులు దేవరకొండ పట్టణం ఎల్ఐసి ఆఫీస్ వెనక మార్కెట్ యార్డు జరుగుతున్నది వడ్డెర వాపన్న విగ్రహావిష్కరణ కొరకు కమిటీలు పూర్తి అయిన తర్వాత వడ్డెర ఓబన్న విగ్రహావిష్కరణ కొరకు అందరం కలిసి ఒక నిర్ణయం తీసుకొని వడ్డెర ఓబన్న జనవరి 11వ తారీఖు నాడు వారి యొక్క జయంతి కార్యక్రమం ఉన్నది జనవరి కంటే ముందే విగ్రహం పెట్టాలని అన్ని ఏర్పాట్లు చేసినాను ఈ యొక్క జయంతి నాడు తెలంగాణ రాష్ట్రం వడ్డెర సంఘం అండ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అధ్యక్షులు శివరాత్రి ఆయిల్ మల్లు గారి అలాగే వడ్డెర సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పీట్ల మల్లేష్ గారి ఇద్దరి ఆధ్వర్యంలో అలాగే రాష్ట్ర కార్యదర్శి వరికుప్పల వెంకటేష్ రాష్ట్ర కార్యదర్శి బొంత వెంకటయ్య గారు నల్లగొండ జిల్లా అధ్యక్షులు సుర మహేష్ గారు మరియు రాష్ట్ర కమిటీ లో జిల్లా కమిటీలో ఉన్న వారంతా ఈ యొక్క కార్యక్రమానికి హాజరవుతారు ఈ యొక్క కార్యక్రమాన్ని భారీ ఎత్తున విజయవంతం చేయాలని వడ్డెర కులస్తులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను కాబట్టి అన్ని మండలాల నుంచి 22వ తేదీ నాడు తప్పక 10 గంటలకు దేవరకొండ మార్కెట్ యార్డ్ కు రాగలరని కోరుచున్నాను ఇట్లు నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం వడ్డెర సంఘం అధ్యక్షులు ఇరగ డిండ్ల కృష్ణ కోరారు

# మంచిర్యాల జిల్లాకు జాతీయస్థాయి పురస్కారం



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల కలెక్టరేట్ మంగళవారం జల శక్తి మంత్రిత్వ శాఖకు చెందిన జల వనరులు, నదుల వికాసం, గంగ సంరక్షణ విభాగం (డీఓడబ్ల్యూఆర్, ఆర్డీ అండ్ జీఆర్) 2024వ సంవత్సరానికి గాను జాతీయ స్థాయి 6వ జల పురస్కారాలలో భాగంగా దేశ రాజధాని న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ ప్లీనరీ హాల్‌లో మంగళవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా మంచిర్యాల జిల్లా తరపున జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పురస్కారాన్ని అందుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్, నల్గొండ, మంచిర్యాల జిల్లాలు జాతీయస్థాయిలో మొదటి 3 స్థానాలు సాధించాయి. జల్ సంచాయి - జన్ భాగిదారి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం 5 లక్షల 20 వేల 362 పనులను పూర్తి చేసి జాతీయ స్థాయిలో మొదటి ర్యాంకును సాధించింది. మొదటి కేటగిరిలో మంచిర్యాల జిల్లా అవార్డుతో పాటు 2 కోట్ల రూపాయల నగదు పురస్కారాన్ని పొందింది.కేంద్ర జలశక్తి శాఖ జాతీయ 6వ జల పురస్కారాలలో సంయుక్త విజేతలు సహా 46 విజేతలను ప్రకటించింది. ఈ పురస్కారాలను అత్యుత్తమ రాష్ట్రం, అత్యుత్తమ జిల్లా, అత్యుత్తమ గ్రామ పంచాయతీ, అత్యుత్తమ పట్టణ స్థానిక సంస్థ, అత్యుత్తమ పాఠశాల / కళాశాల, అత్యుత్తమ పరిశ్రమ, అత్యుత్తమ జల వినియోగదారు సంఘం, అత్యుత్తమ సంస్థ (పాఠశాల / కళాశాల కాకుండా) అత్యుత్తమ పౌర సంఘంతో పాటు జల రంగంలో అత్యుత్తమ వ్యక్తి అనే కేటగిరీలు ఉన్నాయి. ప్రతి పురస్కార విజేతకూ ప్రశంసపత్రం, ట్రోఫీతో పాటు కొన్ని కేటగిరీల్లో నగదు బహుమతులను అందజేశారు. జాతీయ సంపదగా పరిగణిస్తూ నీటి వనరుల్ని అభివృద్ధి చేయడం, సంరక్షించడంతో పాటు సమర్థంగా నిర్వహించడానికి అవసరమైన విధాన ప్రణాళికను సిద్ధం చేసి, ఆయా కార్యక్రమాలను అమలు పరిచే బాధ్యతను జల శక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఒక కేంద్ర శాఖను ఏర్పాటు చేసి అప్పగించారు.నీటి నిర్వహణ, జల సంరక్షణల విషయంలో జాతీయ స్థాయిలో చైతన్యాన్ని పెంపొందింపచేయడానికి ప్రధాన మంత్రి మార్గదర్శకత్వంలో జల శక్తి శాఖ ఒక విస్తృత ఉద్యమాన్ని కొనసాగిస్తుంది. ఈ దృష్టి కోణానికి అనుగుణంగా, ప్రజల్లో నీటి ప్రాధాన్యం గురించి అవగాహనను పెంచడానికీ, నీటిని ఉపయోగించుకోవడంలో అత్యుత్తమ పద్ధతులను అనుసరించేలా వారిని ప్రోత్సహించడానికీ జల వనరులు, నదుల వికాసం, గంగ సంరక్షణ విభాగం (డీఓడబ్ల్యూఆర్, ఆర్డీ అండ్ జీఆర్) జాతీయ జల పురస్కారాలను ఇవ్వడాన్ని 2018లో మొదలుపెట్టింది. 2వ, 3వ, 4వ, 5వ జాతీయ జల పురస్కారాలను వరుసగా 2019, 2020, 2022, 2023 సంవత్సరాలలో అందించారు.హోం మంత్రిత్వ శాఖ (ఎంహెచ్ఏ)కు చెందిన రాష్ట్రీయ పురస్కార్ పోర్టల్‌లో 2024 అక్టోబరు 23న 2024 సంవత్సర 6వ జాతీయ జల పురస్కారాల (ఎన్‌డబ్ల్యూఏ) ప్రక్రియను ప్రారంభించగా 751 దరఖాస్తులు వచ్చాయి. న్యాయ నిర్ణేతల సంఘం దరఖాస్తుల పరిశీలన, మూల్యాంకనం పూర్తి చేశారు. ఎంపిక చేసిన దరఖాస్తులకు సంబంధించి క్షేత్ర స్థాయి పరిశీలనను కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ)తో కలిసి కేంద్ర భూగర్భ జల మండలి (సీజీడబ్ల్యూబీ) పూర్తి చేసింది. ఈ క్షేత్ర స్థాయి నివేదికలను ఆధారం చేసుకొని, సంయుక్త విజేతలు సహా మొత్తం 46 విజేతలను 2024 సంవత్సరానికి గాను ఎంపిక చేశారు.ఈ కార్యక్రమంలో కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సి.ఆర్. పాటిల్, జల శక్తి శాఖ సహాయ మంత్రి రాజ్ భూషణ్ చౌదరి, జల వనరులు, నదుల వికాసం, గంగ సంరక్షణ విభాగం (డీఓడబ్ల్యూఆర్, ఆర్డీ అండ్ జీఆర్) కార్యదర్శి వి.ఎల్. కాంతా రావు, తాగునీరు, పారిశుధ్య విభాగం కార్యదర్శి అశోక్ కె.కె. మీనా, జల శక్తి శాఖకు చెందిన ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం19 నవంబర్2025

# గోపరాజు పల్లి లో ఉపాధి హామీ సామాజిక తనికి గ్రామసభ

వలిగొండ నవంబర్ 18 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండలంలోని గోపరాజు పల్లి గ్రామంలో మంగళవారం ఉపాధి హామీ 15వ విడతసామాజిక తనిఖీ గ్రామ సభ ఏపీఓ పరశురాములు అధ్యక్షతన జరిగింది ఈ గ్రామసభలో ఫీల్డ్ అసిస్టెంట్ మర్రి సైదులు బిఆర్ పి భాను ప్రసాద్గ్రామపంచాయతీ కార్యదర్శి నవనీత కారోబార్ వనం జనార్ధన్ ఆశా వర్కర్ నీరజఉపాధి హామీ కూలీలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానన్న ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్ నవంబర్ 18 ( ప్రజా గొంతుక ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 – గాజులరామారం డివిజన్ "ఎయిరో నగర్" కాలనీలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పర్యటించారు. ఈ సందర్భంగా పార్కుల అభివృద్ధి, అంతర్గత రోడ్ల మరమ్మత్తులతో పాటు మౌలిక వసతుల కల్పనపై విన్నవించారు. అనంతరం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... రోజురోజుకు పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా విస్తరిస్తున్న హైదరాబాద్ నగరంలో మౌళిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యమిస్తూ గత 12 ఏళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి అభివృద్ధి పరిచామని, రానున్న రోజుల్లో కూడా "ఎయిరో నగర్" అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు హనుమంతరావు, మాజీ వార్డు సభ్యులు అంజన్ గౌడ్, అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అంజన్ గౌడ్, నాయకులు ఇమ్రాన్ బేగ్, చెట్ల వెంకటేష్, బోయిని మహేష్, ప్రసాద్, గౌస్, శ్రవణ్, మహిళా నాయకురాలు మామి, ఎయిరో నగర్ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పి.రాజగోపాల్, కోశాధికారి కె.సాయి ప్రసాద్, డైరెక్టర్లు ఏసీఎస్ రావు, ఉమారాణి, కాలనీ వాసులు సుబ్బు యార్లగడ్డ, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# షైన్ స్కూల్ లో కార్తీక సోమవారం వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్ బోనకల్// ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్ కార్తీక మాసం ఆఖరి సోమవారం సందర్భంగా నిన్న రాత్రి షైన్ హై స్కూల్ మానేజ్మెంట్ మరియు ఉపాధ్యాని ఉపాధ్యాయులు ఘనంగా పూజ కార్యక్రమం నిర్వహించారు...పాఠశాల ఆవరణం అంత పండగ వాతావరణం నెలకుంది.పూజ అనంతరం స్వస్తిక్, ఓం మరియు శివుడి రూపాలలో దీపాలను వెలిగించారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ అన్సార్ పాషా మాట్లాడుతూ కార్తీక మాసం అనేది హిందువులకు ఎంతో పవిత్రం అయినది అని, ఈ పూజాకార్యక్రమం లో పాల్గొన్న వారికి ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమం లో కరెస్పాండంట్ అన్సార్ పాషా, డైరెక్టర్ లాల్ మహమ్మద్, ప్రిన్సిపాల్ శ్వేత, అడ్మినిస్ట్రేషన్ నాగేశ్వరావు, ఉపాధ్యాయ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# పకృతి వ్యవసాయాన్ని అనుసరిద్దాం ఆరోగ్యాలను కాపాడుదాం

ప్రజా గొంతుక న్యూస్ జమ్మికుంట ప్రతినిధి రాజు జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామంలో జి ఎన్ ఎన్ ఎస్ కృషి విజ్ఞాన్ కేంద్రం ఆధ్వర్యంలో అజీమ్ ప్రేమ్ జీ వారి ఆర్థిక సహకారం తో నిర్వహిస్తున్న ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ లో భాగంగా ... ప్రకృతి వ్యవసాయ పద్ధతి లో సాగు చేస్తున్న తాటికంటి అంకయ్య గారి వరి పంటను గ్రామంలో రైతులు వెళ్ళి విసిట్ చేయడం జరిగింది. ఇందులో భాగంగా కోరపల్లి ఫీల్డ్ కోఆర్డినేటర్ తాటికంటి శ్రీనివాస్ రైతులకు ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో వరి సాగు విధానాల గురించి మరియు కాషాయాల తయారీ,వాడే విధానాల గురించి రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎడ్ల రమేష్, అంకయ్య, సంపత్, రమణారెడ్డి గిరవైన ఐలయ్యమరియు తదితర రైతులు పాల్గొనడం జరిగింది





# ఉద్యమకారుల హామీలను అమలు చేయాలి

టియు జెఏసి రాష్ట్ర అధ్యక్షుడు ప్రపుల్ రాంరెడ్డిటి యు జెఏసి పట్టణ అధ్యక్షుడుగా కట్ట రాజన్న ప్రజా గొంతుక న్యూస్,(నవంబర్ 18)సూర్యాపేట: తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సాధనలో పాల్గొన్న ఉద్యమకారుల కు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జెఏసి రాష్ట్ర అధ్యక్షుడు ప్రపుల్ రాం రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ పట్టణ అధ్యక్షులుగా కట్ట రాజన్న ను నియామకం చేసి మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారులు 14 సంవత్సరాలుగా తెలంగాణ ఉద్యమంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన స్వరాష్ట్రమే ధ్యేయంగా పనిచేసి రాష్ట్రాన్ని సాధించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ఉద్యమకారులకు 250 గజాల ఇండ్ల స్థలం, నాలుగు గదుల ఇండ్ల నిర్మాణం, 30 వేల పెన్షన్ సౌకర్యం కల్పించి, ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు అందజేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉద్యమకారులకు కార్పొరేట్ స్థాయిలో ఉచితంగా విద్య, వైద్యం, ఉద్యమకారులకు 20 లక్షల భీమా సౌకర్యం కల్పించాలని కోరారు.కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పిడమర్తి లింగయ్య, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు కోడి సైదులు, టి యు జె ఏసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కళ్లెపు చంద్రన్న ప్రసాద్, జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు మోహన్ భైరాగి, తెలంగాణ టియు జెఏసి రాష్ట్ర కమిటీ సభ్యురాలు గోనె విజయ, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి యూసుఫ్ షరీఫ్, జిల్లా నాయకులు ఎస్, కె సయ్యద్, దయాకర్, ఖమ్మం పాటి లక్ష్మమ్మ, పులుగుజ్జు రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు

# కార్తీక దీపోత్సవాన్ని నిర్వహించిన రామకోటి రామరాజు దంపతులు



గజ్వేల్ నవంబర్ 18 ( ప్రజా గొంతుక ) కార్తీక దీపోత్సవాన్ని చివరి మంగళవారం రోజు సందర్భంగా శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో అద్దాల మందిరం వద్ద కార్తీక దీపోత్సవాన్ని సంస్థ అధ్యక్షులు భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు దంపతులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నెల రోజుల పాటు రామకోటి సంస్థ ఆధ్వర్యంలో ఉదయం సాయంత్రం మహ శివునికి కార్తీకమాసం అభిషేకాలు నిర్వహించామన్నారు. కార్తీకమాసం దీపారాధనకు, శివాభిషేకానికి చాలా శ్రేష్టమైన మాసం అని తెలిపారు. జనన మరణాల నుండి విముక్తి పొందడానికి, పరమేశ్వరుని ఆశ్రయించాలన్నారు. జనన మరణాలు దేహానికే గాని జీవునికి కాదన్నారు. అజ్ఞానం పోవాలంటే జ్ఞానం రావాలి, జ్ఞానం పొందితే ఈశ్వరుణ్ణి పొందినట్లే అన్నారు.



# మాదక ద్రవ్యాల నివారణ పై అవగాహన ర్యాలీ.

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్/ రిపోర్టర్ నూక రాందాసు సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ కమిషనర్ టి. రమేష్ ఆధ్వర్యంలోలి "నషా ముక్త భారత్ అభియాన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల మేరకు దేశాన్ని మాదక ద్రవ్యాల బెడద నుండి దూరంగా ఉంచి "డ్రగ్స్ ముక్త భారత్‌లి"గా తీర్చిదిద్దడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, ఎస్ హెచ్ జి ఆర్పీలు , ప్రభుత్వ స్కూల్ విద్యార్థులతో నెహ్రూ చౌక్ నుండి మున్సిపల్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు.ర్యాలీ అనంతరం, పాల్గొన్న వారందరికీ "మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ" చేయించారు.కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ,దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉంటుందని, ముఖ్యంగా 25 సంవత్సరాల లోపు ఉన్న యువత డ్రగ్స్ బారిన పడకుండా సమాజం అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ కొనుగోలు, అమ్మకం, వినియోగం, అక్రమ రవాణా వంటి అంశాలను గుర్తించిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారమివ్వాలని సూచించారు. అదేవిధంగా, డ్రగ్స్ బారినపడిన వారిని పునరావాసం కోసం ప్రభుత్వము అందిస్తున్నడ్రగ్ డి అడిక్షన్ టోల్ ఫ్రీ నంబర్ 14446 ను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.మాదక ద్రవ్యాల రహిత సమాజ నిర్మాణమే "నషా ముక్త భారత్ అభియాన్" ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు.ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి. రమేష్, మున్సిపల్ మేనేజర్ అలీమోద్దీన్ , ఎంఈఓ రాజయ్య , ప్రభుత్వ స్కూల్ ప్రిన్సిపల్ రత్నాకర్ రెడ్డి ,మెప్మా సిఓ స్వరూప , ప్రభుత్వ స్కూల్ విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది, ఎస్ హెచ్ జి ఆర్పీలు పాల్గొన్నారు.

## మర్రిగూడ మండలం,రాజపేట తండ జిపి భవన
# పనులను అడ్డుకున్న గ్రామస్తులు.



(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మర్రిగూడ మండలంలోని రాజుపేట తండా అధికారులు చేపట్టిన నూతన గ్రామపంచాయతీ భావన నిర్మాణాన్ని పనులను మంగళవారం రాజపేట తండా గ్రామస్తులు అడ్డుకున్నారు. ముందుగా స్మశాన వాటికను ఏర్పాటు చేసి తర్వాత భవన నిర్మాణం ఏర్పాటు చేయాలని రాజపేట తండా గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు. తమ డిమాండ్లు నెరవేరే వరకు పనులు జరగనివ్వబోమని తండావాసులు స్పష్టం చేశారు.

# తాడూరి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరిన బాలరాజు



చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) తూప్రాన్ పేట్ లో చౌటుప్పల్ మాజీ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ముద్దంగుల బాలరాజుకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చెంచల శ్రీనివాస్ సీనియర్ నాయకులు దండుగుల వెంకటేష్ మాజీ వార్డ్ సభ్యులు ముద్దంగుల యాదయ్య ముద్దంగుల యాదయ్య, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు రాయితీలు ఇస్తూ,
# పెన్షనర్లకుమొండిచేయిచూపిస్తోంది



–ఈపీఎస్–95పై పెన్షనర్ల తీవ్ర ఆగ్రహం పాటింపు కనీస పెన్షన్ రూ.9వేలు తక్షణమే అమలు చేయాలి ఎంప్లాయీస్ పెన్షన్ స్కీమ్ (ఈపీఎస్–95)ను ప్రవేశపెట్టిన 'పెన్షన్ విద్రోహ దినం'గా పాటిస్తున్నట్లు పెన్షనర్ల సంఘం ప్రకటించింది.ఈ మేరకు నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు సంఘం నేతలు పి. నారాయణరెడ్డి, ఎం. జనార్ధన్ రెడ్డి, పి. కృష్ణమూర్తి తెలిపారు.1996లో ప్రవేశపెట్టిన ఈ పథకం కార్మికులకు ద్రోహం చేయడానికేనని వారు ధ్వజమెత్తారు. ప్రస్తుతం నెలకు రూ.1000 లోపు పెన్షన్తో సుమారు 40 లక్షల కుటుంబాలు దారిద్ర్యంలో మగ్గుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వృద్ధాప్యంలో కనీస అవసరాలు తీరని ఈ పెన్షనలతో గౌరవంగా జీవించలేని దుస్థితి నెలకొందన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు రాయితీలు ఇస్తూ, పెన్షనర్లకు మొండిచేయి చూపిస్తోందని విమర్శించారు. నిత్యం ధరలు పెరుగుతున్నా, పెన్షన్లకు మాత్రం రక్షణ కల్పించడం లేదన్నారు. పథకం అమలుకు ముందు ఇచ్చిన హామీలను విస్మరించడం మోసపూరితమన్నారు. ఈపీఎఫ్ఓ సైతం ఏకపక్షంగా వ్యవహరిస్తూ, సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధంగా హయ్యర్ పెన్షన్ అవకాశాలను దెబ్బతీస్తోందని ఆరోపించారు. ప్రభుత్వంపై నమ్మకం కోల్పోయే వృద్ధాప్యంలో వీధిన పడాల్సి వస్తోందని వారు వాపోయారు.



# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే లక్ష్యం

మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులచే ప్రతిజ్ఞ ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిం చడమే అందరి లక్ష్యమని మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ప్రిన్సిపల్ జయదాసు సిబ్బందితో కలిసి భారీగా అవగాహన ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, యువత డ్రగ్స్ కు దూరంగా ఉండి ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. డ్రగ్స్, గంజాయిని నిర్మూలించేందుకు బాధ్యత గల పౌరులుగా వ్యవహరించి యువత భాగస్వామ్యం కావాలన్నారు. విద్యార్థులు, యువత తమ పరిసరాలు, విద్యాలయాలు ఇతర చోట్ల ఎక్కడైనా డ్రగ్స్ వినియోగించినా విక్రయించినా, తరలించినా సమాచారం ఇవ్వాలన్నారు. డ్రగ్స్‌రహిత సమా జంతో రాష్ట్రంలాగే దేశం ఉన్నతంగా ఉంటుందన్నారు. విద్యార్థులు, యువత డ్రగ్స్‌కు దూరంగా ఉంటూ యాంటీ డ్రగ్స్ సోల్జర్‌గా మారాలన్నారు. ఈ సందర్భంగా అధికారులు, విద్యార్థులు అందరూ కలిసి డ్రగ్స్ నిర్మూలన అందరి బాధ్యత అంటూ ప్రిన్సిపల్ జయదాసు కళాశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులచే ప్రతిజ్ఞ చేశారు.



# షరతులు లేకుండా పత్తిని కొనుగోలు చేయాలి .

టీడీపీ మండల అధ్యక్షులు దోమల వెంకన్న .(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మర్రిగూడ ఏలాంటి షరతులు లేకుండా పత్తిని కొనుగోలు చేయాలని టిడిపి మండల అధ్యక్షుడు దోమల వెంకన్న యాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.రైతు ఎకరాకు 7 క్వింటాలే పత్తి అమ్ముకోవాలనే నిబంధనలు తీసివేయాలన్నారు.రైతుకు ఇష్టం వచ్చిన దగ్గర అమ్ముకునే వేసులుబాటును కల్పించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కపాస్ కిసాన్ యాప్ ను తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు.లేనియెడల టిడిపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కలెక్టరేట్ ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండల టిడిపిప్రధాన కార్యదర్శి పుప్పాల యాదయ్య, మర్రిగూడ గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీరాములు, మర్రిగూడెం మండల తెలుగుదేశం పార్టీఎస్సీ సెల్ అధ్యక్షులు పోలే మల్లయ్య,అంజయ్య, ,దేవరకొండ సత్తయ్య, విజయరాజు, ఇందుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు వీరమల్లమల్లేష్, లెంకలపల్లి తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వరికుప్పల శ్రీనివాస్ , బరిగల గణేష్, వంగాల సత్యనారాయణ రెడ్డి, గొల్లపూడి చిన్నతదితరులు పాల్గొన్నారు.

# రొమ్ము, గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్



ముందస్తు గుర్తింపుతో క్యాన్సర్‌ను జయించవచ్చు: సి.ఎం.ఓ. డా. కిరణ్ రాజ్‌కుమార్(ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 18/ కొత్తగూడెం: సింగరేణి సంస్థ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల సంక్షేమంలో భాగంగా, సంస్థ చైర్మన్ &మ్యా మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరామ్ ఆదేశాల మేరకు కార్పొరేట్ మరియు కొత్తగూడెం ఏరియా మహిళల కోసం మెగా క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్‌ను నిర్వహించారు. కొత్తగూడెం ప్రకాశం స్టేడియం నందు ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో రొమ్ము మరియు గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. వరంగల్‌లోని ప్రతిమ క్యాన్సర్ హాస్పిటల్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.కార్పొరేట్ మరియు కొత్తగూడెం ఏరియాలలోని 35 సంవత్సరాల పైబడిన మహిళలు, రెగ్యులర్ మహిళా ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు, ఉద్యోగుల కుటుంబ సభ్యులు, పదవీ విరమణ పొందిన కార్మికులు మరియు సీపీఆర్ఎంఎస్ కార్డుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఏసీఎంఓ (అడ్మిన్) జి. సునీల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని సీ.ఎం.ఓ. డా. ఆర్. కిరణ్ రాజ్‌కుమార్, ఏసీఎంఓ. ఎం. ఉష మరియు ప్రతిమ క్యాన్సర్ హాస్పిటల్ డాక్టర్ అవినాష్ తిప్పని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మొత్తం 103 మంది మహిళలకు ప్రతిమ ఆసుపత్రి సిబ్బంది వారి సంచార స్క్రీనింగ్ వాహనం ద్వారా డిజిటల్ మెమొగ్రఫీ మరియు అల్ట్రాసౌండ్ వంటి పరీక్షలు నిర్వహించి తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా సీ.ఎం.ఓ. డా. ఆర్. కిరణ్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ, సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమానికి ఎప్పుడూ ముందుంటుందని, ప్రస్తుతం క్యాన్సర్ వ్యాప్తి పెరుగుతున్న కారణంగా ఈ స్క్రీనింగ్ క్యాంపులు నిర్వహిస్తున్నామని తెలిపారు.క్యాన్సర్ లాంటి వ్యాధులను మొదటి దశలోనే గుర్తించడం వలన తొందరగా వాటిని జయించవచ్చు. 35 సంవత్సరాల పైబడిన ప్రతి మహిళ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి," అని ఆయన కోరారు. అలాగే క్యాన్సర్‌ను నివారించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు సరైన ఆహారపు అలవాట్లపై కూడా దృష్టి సారించాలని సూచించారు.ప్రతిమ క్యాన్సర్ హాస్పిటల్ డాక్టర్ అవినాష్ తిప్పని రొమ్ము మరియు గర్భాశయ క్యాన్సర్ రావడానికి గల కారణాలు, జాగ్రత్తలు మరియు పాటించాల్సిన ఆహార నియమాలపై మహిళలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ.పిఎం పి.బి. అవినాష్, మెయిన్ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్, వైద్య సిబ్బంది మరియు మహిళా ఉద్యోగులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మంత్రి వివేక్ వెంకట్ స్వామి ని కలిసిన మాసశేఖర్ బృందం



ఉప్పల్ ప్రజా గొంతుక ప్రతినిధి ఉప్పల్ డివిజన్లోని సెవెన్ హిల్స్ కాలనీలో నూతనంగా నిర్మించుకున్న చైతన్య గృహప్రవేశానికి తెలంగాణ రాష్ట్ర కార్మిక ,ఉపాధి ,శిక్షణ మరియు కర్మాగారాలు మైన్స్ అండ్ జియాలజీ శాఖామాత్యులు శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి విచ్చేసి చైతన్య కుటుంబ సభ్యులకు శుభాశీస్సులు అందించడం జరిగినది . అనంతరంమేడ్చల్ జిల్లా షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం అధ్యక్షులు, ఉప్పల్ మాల సంఘాల ఇంచార్జ్ ,చిలకనగర్ మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు మాస శేఖర్ మంత్రి వివేక్ వెంకటస్వామిని మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువ తో సత్కరించడం జరిగినది. మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ ఈనెల 23 న సరూర్ నగర్ గ్రౌండ్లో జరిగే మాలల సభకు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు .ఇంకా ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 12 డివిజన్ మాజీ కార్పొరేటర్ బొమ్ము కళ్యాణ్ కుమార్, మాల మహానాడు రాష్ట్ర నాయకులు లింగస్వామి ,బన్నీ తదితరులు మంత్రి ని కలిసిన వారిలో ఉన్నారు.

# వడ్డెరల మీద పోలీసుల దుశ్చర్యలపై చర్యలు తీసుకోవాలి



జాతీయ వడ్డెర సంఘం పీట్ల శ్రీధర్ నేతృత్వంలో స్టేషన్ ముట్టడి హైదరాబాద్ నవంబర్ 18 (ప్రజా గొంతుక )ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చిలకలూరిపేట నియోజకవర్గం యడ్లపాడు మండలంలో చోటుచేసుకున్న ఉద్రిక్తత తీవ్ర ఆందోళనకు దారితీసింది. స్థానికంగా రెండు సామాజిక వర్గాల మధ్య నెలకొన్న గొడవ నేపథ్యంలో యడ్లపాడు పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన వడ్డెర ప్రజలు సుమారు 50 మందిపై పోలీసులు ఎలాంటి హెచ్చరిక లేకుండా విచక్షణ రహితంగా దాడికి దిగినట్లు ప్రత్యక్ష సాక్షులు ఆరోపిస్తున్నారు. లాఠీచార్జ్ రూపంలో జరిగిన ఈ దాడిలో పలువురు తీవ్రంగా గాయపడటమే కాకుండా, లాఠీలు విరిగేలా కొట్టడంతో స్పృహ తప్పి కొంతమంది నేలపై పడిపోయినా కూడా ఆపకుండా దాడి చేసినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటన సమాచారం హైదరాబాదులో ఉన్న జాతీయ అధ్యక్షులు వడ్డెర సంఘం పీట్ల శ్రీధర్ వరకు చేరగానే ఆయన అత్యవసరంగా స్పందించారు. వెంటనే సుమారు 100 మంది వడ్డెర నాయకులతో కలిసి అర్ధరాత్రి వేళ హుటాహుటిన యడ్లపాడు బయలుదేరి ఉదయం పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. స్టేషన్ ఎదుట భారీ సంఖ్యలో జాతీయ, రాష్ట్ర నాయకులు గుమికూడడంతో అక్కడ ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. ఈ సందర్భంగా పీట్ల శ్రీధర్, వల్లేపు శివకుమార్ లు మాట్లాడుతూ"పోలీసులు ప్రజల రక్షకులు కానీ, వడ్డెరలపై ఇలా దాడి చేయడం హేయమైన చర్య అని విమర్శించారు. బాధ్యులైన కానిస్టేబుళ్లను వెంటనే సస్పెండ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి" అని హెచ్చరించారు.పీట్ల శ్రీధర్ తో పాటు వచ్చిన జాతీయ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు వల్లపు శివకుమార్, పీట్ల మల్లేష్, జాతీయ నాయకులు, రాష్ట్ర స్థాయి నాయకులు, స్థానిక వడ్డెర ప్రతినిధులు కలిసి యడ్లపాడు ఎస్సై రామకృష్ణకు అధికారికంగా ఫిర్యాదు అందజేశారు. మొత్తం సంఘటనపై నిష్పక్షపాత దర్యాప్తు చేసి, గాయపడిన వడ్డెరలకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. స్థానిక ప్రజలు కూడా సంఘటన పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు లాఠీలు ఝుళిపించిన తీరు, అనవసరంగా దాడికి దిగిన తీరు సోషల్ మీడియాలో వీడియోల రూపంలో వైరల్ అవ్వడంతో ఈ ఘటనపై తీవ్రమైన చర్చ నెలకొంది. యడ్లపాడు పోలీసుల దౌర్జన్యంపై రాష్ట్రవ్యాప్తంగా వడ్డెర సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తుండగా, ఈ కేసు సుమోటోగా తీసుకుని, పోలీసులపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. లేని యెడల దేశంలో నలుమూలల నుంచి వడ్డెర సమాజాన్ని ఏకం చేసి ఉద్యమం చేస్తామని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు, రాష్ట్ర నాయకులు, వడ్డెర సంఘం సభ్యులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# స్వదేశీ గమన శుభాకాంక్షలు

ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు అమెరికా పర్యటన ముగించుకొని స్వదేశానికి తిరిగి వస్తున్న గౌరవ పెద్దలు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎర్రుపాలెం మండలం రాజుపాలెం మాజీ సొసైటీ అధ్యక్షులు బొగ్గుల గోవర్ధన్ రెడ్డికి మరియు వారి సతీమణి వెంకటాపురం మాజీ సర్పంచ్ బొగ్గుల లక్ష్మి దంపతులకు స్వదేశ ఆగమన శుభాకాంక్షలు.ఇట్లు మీ కుటుంబ సభ్యులయినటువంటి శ్రీనివాసరెడ్డి నారాయణమ్మ వంశీ కుమార్ రెడ్డి కర్నాటి సుధాకర్ రెడ్డి ఎర్రుపాలెం మండలం కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ మండల అధ్యక్షులు సుభాషిని మహంతి తలపు రెడ్డి సీతా రెడ్డి శ్రీ లక్ష్మీ సాయి పూజిత గగన్ శ్యామ్ రెడ్డి తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.




# కలెక్టర్ జితేశ్ వి. పాటిల్‌కు జాతీయ అవార్డు!

రాష్ట్రపతి చేతుల మీదుగా 'జల్ సంచయ్ జన్ భాగీదారీ' అవార్డు ప్రదానంప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 18/ కొత్తగూడెం, : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేశ్ వి. పాటిల్ జాతీయ స్థాయి అవార్డుకు ఎంపికై, జిల్లాకు అరుదైన గౌరవాన్ని తీసుకొచ్చారు.జిల్లాలో 'జల్ సంచయ్ జన్ భాగీదారీ' కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసినందుకు గాను, ఆయన ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును సొంతం చేసుకున్నారు.ఢిల్లీలో రాష్ట్రపతి చేతుల మీదుగా:ఈ అవార్డు ప్రదానోత్సవం మంగళవారం ఢిల్లీలో జరుగనుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా కలెక్టర్ జితేశ్ వి. పాటిల్ ఈ అవార్డును అందుకోనున్నారు. అవార్డు విభాగం: సౌత్ జోన్ 3వగరు బహుమతి: రూ. 25 లక్షలు తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి ఈ అవార్డుకు ఆరు జిల్లాలు ఎంపిక చేయగా, వాటిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చోటు దక్కించుకోవడం విశేషం. జల సంరక్షణలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచే దిశగా కలెక్టర్ చేసిన కృషికి గుర్తింపుగా ఈ జాతీయ పురస్కారం దక్కింది



# చింతల భూపాల్ రెడ్డి ఆశయ సాధన నిజమైన నివాళులు

జాన్ వెస్లీ సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) అమరజీవి కామ్రేడ్ చింతల భూపాల్ రెడ్డి చౌటుప్పల్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఎంపీటీసీగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా తన జీవితాంతం పేద ప్రజల సంక్షేమం కోసం సిపిఎం పార్టీ విస్తరణ కోసం అహర్నిశలు కృషి చేశారని అన్నారు.పార్టీ నిర్మాణంలో కందాల రంగారెడ్డి వారసత్వాన్ని అందుకొని పార్టీపై జరుగుతున్న దాడులు దౌర్జన్యాలను తిప్పికొట్టడంలో చౌటుప్పల్ ప్రాంతంలో కీలకంగా పని చేశారని అన్నారు.సర్పంచ్ గా పనిచేస్తున్న సమయంలో ఉమ్మడి రాష్ట్రంలోనే చౌటుప్పల పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్ది ఉత్తమ సర్పంచ్ అవార్డును అందుకున్న వ్యక్తి భూపాల్ రెడ్డి అన్నారు. నిరంతరం ప్రజల్లో ఉండడం ప్రజా సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహించడం ఆయన దినచర్యగా ఉండేదని అన్నారు.పార్టీ లో పని చేసే యువ కార్యకర్తలను నాయకులుగా తీర్చిదిద్దడంలో వారిని ప్రోత్సహించడంలో ఆయనది ఒక ప్రత్యేకమైన స్థానమని అన్నారు.అమరజీవి కందాల రంగారెడ్డి మరణాన్ని అనంతరం చౌటుప్పల్ ప్రాంతంలో పార్టీని మరింత నిర్మాణం చేయడంలో పార్టీ కార్యకర్తలకు అండగా ఉండి కాపడటంలో కీలకంగా పని చేశారని వారు ఈరోజు భౌతికంగా దూరం కావడం బాధాకరమని వారి యొక్క ఆశయాలను ఆదర్శాలను పాటిస్తూ ముందుకు సాగడం వారికిచ్చే ఓ ఘనమైన నివ్వాలని అన్నారు. మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు. సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య ,జిల్లా కార్యదర్శి ఎండి జాంగిర్ ,పొంతల చంద్రారెడ్డి ,కొండమడుగు నరసింహ ఆశయ,బూర్గు కృష్ణారెడ్డి గంగాదేవి సైదులు, ఎండి పాషా,గోశిక కరుణాకర్, అవ్వారు రామేశ్వరి బండారు నరసింహ, బత్తుల శ్రీశైలం, చింతల దామోదర్ రెడ్డి ,దండా అరుణ్ కుమార్ ,గోపగోని లక్ష్మణ్ ,నివాళులర్పించడం జరిగింది

# జిన్నారం మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల నిరసన సంఘీభావం తెలిపిన బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు




ఆరు నెలలుగా జీతభత్యాలు లేక నిరసనకు దిగిన పారిశుద్ధ కార్మికులు ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 18 జిన్నారం పురపాలక సంఘం కార్యాలయం ముందు నిరసనకు దిగిన పారిశుద్ధ కార్మికులు 6 నెలల నుంచి జీతభత్యాలు లేక వారు పడుతున్న ఆవేదనను తట్టుకోలేక ఈరోజు నిరసనకు దిగారు బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు వారికి సంఘీభావం తెలిపారు ఈ పరిశుద్ధ కార్మికులు ఆరు నెలలుగా జీతాలు లేక రోడ్డెక్కే పరిస్థితి వచ్చింది అధికార యంత్రాంగం కాంగ్రెస్ ప్రభుత్వం వారి పరిస్థితి చూసి ఇప్పటికైనా వారి జీతాలు సకాలంలో అందే విధంగా చూడాలని వారు డిమాండ్ చేశారు మున్సిపల్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నట్లు పారిశుద్య కార్మికులు తెలపడం జరిగింది. పేరుకు మున్సిపాలిటీ కానీ సిబ్బందికి జీతాలు రాకపోతే మున్సిపల్ అధికారి ఏం చేస్తున్నట్లు అని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ నిరసన కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు జిన్నారం మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాస్ గౌడ్ శ్రీధర్ గౌడ్ బ్రహ్మేందర్ గౌడ్ అంజిరెడ్డి నిఖిల్ గౌడ్ గ్రామస్తులు పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు



# భూపాల్ రెడ్డి పార్థీవ దేహానికి పూలమాలలు వేసినివాళులర్పించిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ గ్రామ మాజీ సర్పంచి, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు, ఉమ్మడి నల్గొండ జిల్లా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతల భూపాల్ రెడ్డి మృతి చెందగా చౌటుప్పల్ పట్టణంలోని విద్యానగర్ కాలనీలోని ఆయన నివాసానికి చేరుకుని భూపాల్ రెడ్డి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరియు మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్ మరియు మండల,మున్సిపల్ ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం19 నవంబర్2025







## ఎస్ యఫ్ ఐ జిల్లా మహాసభలను జయప్రదం చెయ్యండి

ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర డివిజన్ మహాసభలు మధిర పట్టణ కేంద్రంలో గల బోడెపుడి భవనంలో నిర్వహించడం జరిగింది. ఈ మహాసభలో నూతన అధ్యక్ష కార్యదర్శులుగా ముంగి.గోపీచంద్ మర్రి.సాయికుమార్ ను ఎన్నుకోవడం జరిగింది. డివిజన్ కమిటీ సభ్యులుగా 22 మందిని ఎన్నుకోవడం జరిగినది. ఈ డివిజన్ మహాసభలకు ఖమ్మం జిల్లా అధ్యక్షులు పొనుకుల సుధాకర్ ఎస్ యఫ్ ఐ మాజీ రాష్ట్ర నాయకులు మంద.సైదులు పాల్గొని మాట్లాడుతూ. నిరంతరం విద్యారంగా సమస్యలపై పోరాటాలు చేస్తున్నట్టు ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం విద్యార్థుల పట్ల ఎంతో కృషి చేస్తుందని ఈనెల 20వ తేదీన పాలేరు డివిజన్లో జరిగే ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ స్ ఫీజ్ రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని మన ముందు రెండే ప్రశ్నలు ఉన్నాయి అని :ఫీజు రీయింబర్స్మెంట్ ఆలస్యం ఎందుకు?హాస్టల్ మెస్ బిల్లు పెంచారు ఎందుకు....?ఎవరి కోసం?జవాబు ఒక్కటే: ప్రైవేటీకరణ పేరుతో విద్యను కార్పొరేట్లకు అమ్ముతున్నారు!కానీ మనం అమ్ముడుపోము పోరాడతాం అని తెలియజేశారు.మన హక్కులు మనమే సాధించుకుందాం!మనం ఒంటరిగా ఉంటే ఓడిపోతా%శీమనం కలిస్తే ప్రభుత్వాన్నే కదిలిస్తాం! అని అన్నారు.ఈ మహాసభలో ఎలిజాల గోపీచంద్ రాధాకృష్ణ మధిర నియోజకవర్గ మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పిఎసిఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



గండీడ్ నవంబర్ 18 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం లింగాయపల్లి గ్రామంలో పి ఎ సి ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని పి ఎ సి ఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వరి ధాన్యానికి మద్దతు ధరతో పాటు సన్న రకం వరి ధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అదనంగా ప్రభుత్వం అందజేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో గండీడ్ మండలం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి,పి ఎ సి ఎస్ డైరెక్టర్లు సత్యనారాయణ రెడ్డి,బాలస్వామి, సీ ఈ వో ఆశన్న,ఖాజా, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, చెన్నయ్య,సురేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు

## నేడు ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయండి.



ఎం సి పి ఐ యు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న పిలుపుప్రజా గొంతుక న్యూస్, (నవంబర్ 18)సూర్యాపేట:తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు రాష్ట్రపతి అవార్డు గ్రహీత కృష్ణా గోదావరి నది జలాల అనుసంధానకర్త ఎం సిపిఐ యూ పోలిట్ బ్యూరో సభ్యులు అమరజీవి కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి మాజీ ఎంపీ ఎస్సార్ ఎస్పీ కాలువకు సూర్యాపేట జిల్లాకు పేరు పెట్టాలని ప్రభుత్వానికి ఎం సిపిఐ యు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరి కుప్పల వెంకన్న మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నాని జయప్రదం చేయాలని కోరారు. ఆనాడు అసెంబ్లీ పార్లమెంటులో భీమిరెడ్డి తన కంచు కంఠాన్ని వినిపించి ప్రజలకు సాగునీరు త్రాగునీరు అందించాలని అనేక ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి అటు కేంద్ర ప్రభుత్వంతో ఇటు రాష్ట్ర ప్రభుత్వంతో కొట్లాడి కాల్వ కోసం 1996 మార్చి ఆరో తారీకు మిర్యాలగూడ పార్లమెంట్ సభ్యులుగా స్వయంగా దగ్గర ఉండి చంద్రబాబు నాయుడుతో శంకుస్థాపన చేయించిన చరిత్ర భీమిరెడ్డి దని వెంకన్న గుర్తు చేశారు.కాలువ కోసం ఆరాటపడి పోరాటం చేసి గోదావరి నీళ్లు చూసి మరణిస్తానని శబ్దం చేసిన పోరాట వీరుడు 2008 మే 9వ తేదీ మరణించారని. సూర్యాపేటలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 16న జరిగిన వారి సంతాప సభలో మంత్రులు దామోదర్ రెడ్డి జానా రెడ్డి గారు వారి నోటి మాటలతో శ్రీరాంసాగర్ కాలువకు భీమిరెడ్డి పేరు పెడతామని ప్రకటించిన విషయం ప్రజలకు పాత్రికేయులకు తెలుసని తెలిపారు. ఈ ప్రభుత్వం గతాన్ని గుర్తించకుండా తొందరపడి నిర్ణయం తీసుకుందని వెంటనే దాన్ని రద్దు చేసి భీమిరెడ్డి పేరు నామకరణం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## కేజీ సేల్ ను సద్వినియోగం చేసుకోవాలి



ప్రజా గొంతుక న్యూస్, (నవంబర్ 18)సూర్యాపేట: జిల్లా కేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఆల్ బ్రాండ్ సేల్ రూ. 999కే కేజీ సేల్ ను సూర్యాపేట పట్టణ,పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిర్వహకులు సతీష్ కుమార్ అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో అన్ని రకాల బ్రాండెడ్ సేల్ ఫ్యాక్టరీ అవుట్ లెట్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ వద్దపురుషులు,మహిళలు, పిల్లలకు కావాల్సిన అన్ని రకాల దుస్తులు లభిస్తాయని తెలిపారు. నాణ్యమైన వస్త్రాలు కేజీ 999 రూపాయలకే లభిస్తాయని అన్నారు.ఈ కేజీ సేల్ ను ఈ నెల 24 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు.ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## ఎల్ టి లోన్ల మంజూరుకు సానుకూలంగా స్పందించిన డిసిసిబి చైర్మన్ కొత్తకుర్మా సత్తయ్య గారికి ప్రత్యేక ధన్యవాదాలు



గండీడ్ నవంబర్ 18ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం రైతులకు దీర్ఘకాలిక రుణాలు ఎల్ టీ లోన్ నిధులు మంజూరు చేయాలని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డి సి సి బి చైర్మన్ కొత్తకుర్మా సత్తయ్య గారిని, సీఈఓ%ఒ%జిఎం పి.ప్రభాకర్ రెడ్డి గారిని జిల్లా కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేసిన. ఉమ్మడి గండీడ్ మండలం పి ఎ సి ఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ. ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ మాట్లాడుతూ త్వరలోనే నిధులు మంజూరు చేస్తామని హామీ ఇవ్వడంతో ఉమ్మడి గండీడ్ మండలం పి ఎ సి ఎస్ పాలకమండలి తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని గండీడ్ పి ఎ సి ఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో. శామీర్ పేట్ పి ఎ సి ఎస్ చైర్మన్ మధుకర్ రెడ్డి పాల్గొన్నారు

## 20 నా జిల్లా మైనార్టీ యువ నాయకులు షేక్ ఆలీ జన్మదిన వేడుకలు.



ముఖ్యఅతిథిగా హాజరుకానున్న కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ ముహీనుద్దీన్ శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 18: మెదక్ జిల్లా శివంపేట మండల కేంద్రానికి చెందిన జిల్లా మైనార్టీ యువ నాయకులు షేక్ ఆలీ జన్మదినం వేడుకలు నవంబర్ 20న అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది. జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహినోదిన్ విచ్చేయనున్నారు. కావున షేక్ అలీ అభిమానులు,సన్నిహితులు పెద్ద సంఖ్యలో హాజరై జన్మదిన వేడుకలను విజయవంతం చేయగలరు.



## ఆంధ్ర నుంచి హాలియాకు గంజాయి తరలిస్తున్న నలుగురు యువకుల అరెస్ట్...

నల్గొండ జిల్లా ప్రతినిధి/ ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:18ఆంధ్ర నుంచి హాలియాకు గంజాయి తరలిస్తున్న నలుగురు యువకుల అరెస్ట్.యువకులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు .హాలియా పోలీస్ స్టేషన్ ఎస్ఐ బి.సాయిప్రశాంత్ ఆధ్వర్యంలో, పోలీసు సిబ్బంది అల్వాల్ "%శ%" రోడ్డుపై ప్రత్యేక దాడి చేసి నలుగురు నిందితులను రెడ్ హ్యాండెడ్ గా అదుపులోకి తీసుకున్నారు.వారి దగ్గర పట్టుబడిన 1,పట్టుబడ్డ వారి నుంచి 1200 గ్రాములు గంజాయి.2, ఒక బైకు.3, నాలుగు సెల్ ఫోన్లు. 4, 2000 రూపాయల నగదు. స్వాధీనం.అరెస్టైన నిందితులు:1) మొహమ్మద్ రియాజ్ బాబా (22), బైక్ మెకానిక్, హాలియా 2) సల్లా అజయ్ (26), సెల్ ఫోన్ టెక్నీషియన్, హాలియా 3) షేక్ జీషాన్ హుస్సేన్ (22), విద్యార్థి, హాజరిగూడెం 4) చల్లా చిన్న అంజనేయులు ఏ బండా అంజి (24), మేస్త్రి మాచర్లపరారీలో ఉన్న నిందితులు:1) చల్లా పెద్ద అంజనేయులు ఏ మ్యాక్స్ (30), మాచర్ల 2) అమరవరపు జేమ్స్ (22), పంపు ఆపరేటర్, అలీనగర్ చెక్‌పోస్ట్ 3) కేశమల్ల అంజి (18), %ఐజీ% ఆపరేటర్, రెడ్డి కాలనీ, హాలియాఈ ఆపరేషన్‌ను నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, మిషన్ పరివర్తనలో భాగంగా, హాలియా సి ఐ శ్రీ డి. సతీష్ రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించారు. అరెస్టైన నిందితులను వైద్య పరీక్షల అనంతరం గౌరవనీయ న్యాయస్థానం ఎదుట రిమాండ్‌కు హాజరు పరుస్తాము. పరారీలో ఉన్న నిందితుల కోసం గాలింపు కొనసాగుతోంది.డీఎస్పీ సందేశం:"గంజాయి, మాదకద్రవ్యాలపై జీరో టాలరెన్స్. సేవించే వారైనా, అమ్మే వారైనా ఎవరినీ వదలము." డీఎస్పీ కే. రాజశేఖర్ రాజు అన్నారు



## భవిష్యత్ భాగ్యనగరం ఫ్యూచర్ సిటీనే: కిచ్చన్న

గ్లోబల్ సమ్మిట్ తో మారనున్న మహేశ్వరం ముఖచిత్రం(ప్రజాగొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 17:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రం లో ప్రపంచంలో ఉన్న ప్రముఖ విద్య, ఆరోగ్య సహా ఇతర సంస్థలను ఫ్యూచర్ సిటీకి తీసుకురావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిసెంబర్ 8,9 తేదీల్లో గ్లోబల్ సమ్మిట్ ను నిర్వహిస్తున్నారని కేఎల్ఆర్ గుర్తు చేశారు.మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు భారత్ ఫ్యూచర్ సిటీలో పరిపాలన భవన్ నిర్మాణం సహా గ్లోబల్ సమ్మిట్ కోసం ఎంపిక చేసే స్థలాన్ని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... భవిష్యత్ భాగ్యనగరం ఫ్యూచర్ సిటీనే కాబోతుందని మరోమారు స్పష్టం చేశారు. అంతర్జాతీయ సంస్థలు, పెట్టుబడులను.ఆకర్షించేందుకు గ్లోబల్ సమ్మిట్ ను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భారీ సదస్సు నిర్వాహణకు హైదరాబాద్ నగరంలో 4 ప్రాంతాలను ఎంపిక చేసినట్లు లక్ష్మారెడ్డి తెలిపారు. ఇప్పటికే స్కిల్ యూనివర్సిటీ, ఇతర భవనాల పనులు జరుగుతున్నాయి. పనులు జరుగుతున్న మ్యాప్ లను కేఎల్ఆర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ ఇంజనీరింగ్ అధికారులతో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమీక్ష సమావేశం



చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) తరగతి గదిలో విద్యార్థులు ఏకాగ్రతతో శ్రద్ధగా చదవాలంటే మెరుగైన సదుపాయాలు ఉండాలనే ఆలోచనతో పనిచేస్తున్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు శ్రీకారం చుట్టారు.దాంట్లో భాగంగానే మర్రిగూడ మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల పాఠశాలలో 1.50 కోట్ల రూపాయల సొంత నిధులతో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించారు.. నియోజకవర్గంలోని 18 రెసిడెన్షియల్ పాఠశాలలో కూడా మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడానికి ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తున్నారు.దాంట్లో భాగంగానే చౌటుప్పల్ లోని తన వ్యక్తిగత క్యాంప్ కార్యాలయంలో నారాయణపూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల పాఠశాలలో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా నూతన భవనాల నిర్మాణం, నూతన బాత్రూంలు టాయిలెట్స్ నిర్మాణం,డైనింగ్ హాల్స్,వంటగది,ప్రహరీ గోడ నిర్మాణం,ఆ టస్థలం ఆధునీకరణ తో పాటు విద్యార్థినులు ఎదుర్కొంటున్న సమస్యల సత్వర పరిష్కారం కోసం విద్యాశాఖ అధికారులు ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రభుత్వ నుండి మంజూరై వస్తున్న నిధుల కు తోడు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ తరపున కూడా సొంత నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు.నారాయణపూర్ కస్తూరిబా బాలికల పాఠశాల నూతన భవనాల నిర్మాణ నమూనాను ఎమ్మెల్యే కి చూయించారు అధికారులు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా విద్యార్థినుల అవసరాలకు అనుగుణంగా భవనాల నిర్మాణ నమూనాలో పలు మార్పులు చేయాలని సూచించారు. వీలైనంత త్వరగా నూతన భవనాల నిర్మాణం చేపట్టాలని అధికారులను కాంట్రాక్టర్ ని ఆదేశించారు ఈ చలికాలంలో విద్యార్థులు చన్నీళ్లతో స్నానాలు చేయడం చాలా కష్టంగా ఉంటుందని కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేడినీటి కోసం గీజర్లు ఏర్పాటు చేస్తామని వీటి తో పాటు,ఇన్వర్టర్,డైనింగ్ హాల్, టాయిలెట్స్ కి సహకారం అందిస్తామన్నారు.రాత్రి సమయంలో వసతి గృహాలలో విద్యార్థులు ఇబ్బందులు పడొద్దని నారాయణపురం మండల కేంద్రంలోని కేజీబీవీ మోడల్ స్కూల్,చౌటుప్పల్ లోని కేజీబీవీ మోడల్ స్కూల్ గురుకుల పాఠశాల, చౌటుప్పల్ మండలం తూప్రాంపేటలో నిర్వహిస్తున్న గురుకుల పాఠశాలలకు విద్యుత్ సమస్య రాకుండా ప్రతి పాఠశాలకు 100 కేవీ ట్రాన్స్ఫార్మర్లు ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులను ఫోన్లో ఆదేశించారు.ఈ సమీక్ష సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖ అధికారి(డీఈవో) సత్యనారాయణ, చౌటుప్పల్ ఎంఈఓ గురువారావు, డిఈ శివకుమార్, కాంట్రాక్టర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## ఉత్తమ ప్రతిభ కనబరిచిన శివంపేట కానిస్టేబుల్ మహేందర్.

మహేందర్ కు నగదు పురస్కారం అందజేసిన తూప్రాన్ డిఎస్పి.శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,నవంబర్ 18:మెదక్ జిల్లా. తూప్రాన్ క్రైమ్ మీటింగ్ యందు తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ అక్టోబర్ నెలకు సంబంధించి డివిజన్లో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు ఉత్తమ కానిస్టేబుల్ గా శివంపేట పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ ఎం.మహేందర్ ని గుర్తించి అతనికి నగదు పురస్కారం అందజేయడం జరిగింది.కానిస్టేబుల్ మహేందర్ ను సిఐ రంగాకృష్ణ,మరియు ఎస్ఐ మధుకర్ రెడ్డి అభినందించారు.



# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, నార్సింగ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఘనంగా దూడల వెంకటేష్ గౌడ్ జన్మదినోత్సవం శంషాబాద్ మున్సిపాలిటీ మధురానగర్‌లో అంగరంగ వైభవంగా వేడుకలుశంషాబాద్, నవంబర్ 18(ప్రజా గొంతుక)శంషాబాద్ మున్సిపాలిటీలోని మధురానగర్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నార్సింగ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల. వెంకటేష్ గౌడ్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. స్థానిక కార్యకర్తలు, అభిమానులు, నాయకులు భారీగా తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా 7వ వార్డు మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అంజాద్ ప్రత్యేక అతిథిగా హాజరై వెంకటేష్ గౌడ్ ని శాలువాతో సత్కరించి, కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.కార్యక్రమంలో మాట్లాడిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాట్లాడుతూ“ వెంకటేష్ గౌడ్ ఎల్లప్పుడూ బడుగు%-%బలహీన వర్గాల కోసం పోరాడే పోరాట యోధుడు. ప్రజల సమస్యల్లో ముందుండి నిలిచే నాయకుడు. ప్రజలే ఆయన బలం,” అని ప్రశంసించారు.అలాగే ఆయన రాజకీయ ప్రయాణం, ప్రజాసేవలో చేసిన కృషిని కొనియాడుతూ ఆయురారోగ్యాలతో ఇంకా ఎన్నో సంవత్సరాలు ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# నియోజకవర్గాన్ని అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంచిన కల్వకుంట్ల కుటుంబానికి మాట్లాడే హక్కు లేదు

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడుజువ్వాడి కృష్ణారావు ప్రజా గొంతుక ప్రతినిధి (ఇంద్రాల హరీష్),కోరుట్ల కోరుట్ల నియోజకవర్గాన్ని అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంచిన కల్వకుంట్ల కుటుంబానికి మాట్లాడే హక్కు లేదు అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడుజువ్వడి కృష్ణారావు అన్నారు నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని జువ్వడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో మంగళవారం రోజు జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గం ఏర్పాటు అయిన నాటి నుండి కల్వకుంట కుటుంబంలోని తండ్రి కొడుకులు ఎమ్మెల్యేలు గా ఎన్నికైన నియోజకవర్గాన్ని అభివృద్ధి పరచడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న పది సంవత్సరాల కాలంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమలు పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఉన్న కల్వకుంట్ల తారక రామారావు కోరుట్ల ఎమ్మెల్యేగా ఉన్న కల్వకుంట్ల సంజయ్ లు సన్నిహితులము అని చెప్తూ ముత్యంపేటలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ నిర్మించిన చక్కెర కర్మాగారాన్ని మూసి వేయించిన ఘనత కల్వకుంట్ల కుటుంబాన్ని కాదా అని అన్నారు కొండ్రి కర్ల వంతెన నిర్మించారా? మెట్టుపల్లి డిగ్రీ కాలేజీని నడవకుండా చేశారు కదా జువ్వడి రత్నాకర్ రావు గారు మంత్రిగా ఉన్న సమయంలో కోరుట్ల నియోజకవర్గానికి రాష్ట్రంలోనే ఉమ్మడి రాష్ట్రంలోనే రెండోదిగా పశు వైద్య కళాశాలను మంజూరు చేయించారని కానీ కల్వకుంట్ల కుటుంబం తమ స్వార్థంతో నియోజకవర్గంలో నడుస్తున్న తిరుమల ఇంజనీరింగ్ కళాశాలను ఇక్కడి నుంచి హైదరాబాద్ తరలించి కల్వకుంట్ల కుటుంబ వ్యాపారం చేసుకుంటున్నది వాస్తవం కాదా అని అన్నారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం,కోరుట్ల నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, కోరుట్ల పట్టణ ఉపాధ్యక్షులు నయీం, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముక్కెర లింబాద్రి, కిషన్ సెల్ జిల్లా కార్యదర్శి పోతుగంటి శంకర్,కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కట్కం చంద్ర శేఖర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ వసీద్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ముజ్జు,సరుగు సురేష్ , సులేమాన్, అరవింద్, ఏ. ఆర్ అక్బర్,రవీందర్,సత్యం తదితరులు పాల్గొన్నారు

# కొత్తగూడెం కేంద్రంగా మైనింగ్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచ పట్టణ కేంద్రంలో పిడిఎస్యు జిల్లా నాలుగవ మహాసభ జిల్లా అధ్యక్షుడు శ్యామ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సభకు టి పి టి ఎఫ్ జిల్లా కార్యదర్శి బాలు,పిడిఎస్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు,పి.డి.ఎస్.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బోనగిరి మధు,మహాసభ ఆహ్వాన సంఘ అధ్యక్షులు ఎస్ ఉపేందర్ రావు లు హాజరై మాట్లాడుతూ.విద్యార్థి ఉద్యమాల దిక్సూచి పిడిఎస్ యు విద్యార్థి సంఘం అని కొనియాడారు ప్రగతిశీల భావజాలం వ్యాప్తి జరగాలంటే పిడిఎస్యు లాంటి విప్లవ విద్యార్థి సంఘాలు చురుకైన పాత్ర పోషించాలని తెలిపారు గత 50 సంవత్సరాలుగా దేశంలోని తాడిత పీడత ప్రజల విద్యార్థుల భవిష్యత్తు ప్రధాన ధ్యేయంగా వారి అభివృద్ధి కోసం ప్రభుత్వ విద్యాలయాల బలోపేతం కావాలని అలుపెరుగని పోరు నిర్వహించిందని ఈ క్రమంలో పోలీసు నిర్బంధాలను తప్పుడు కేసులను మత ఉన్మాదుల దాడులను ఎదిరించి తెలుగు నేలపై సువర్ణ అక్షరాలతో చరిత్రను సృష్టించిందని ఆశాభావం వ్యక్తం చేశారు. కొత్తగూడెం కేంద్రంగా ఈ ప్రాంత విద్యార్థులకు ఇక్కడ ఉన్న పరిశ్రమలకు అనుగుణంగా మైనింగ్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని వక్తలు అందరూ ముక్తకంఠంతో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గిరిజన ఆదివాసీలు అధికంగా ఉన్న ఈ జిల్లాలో జీవో నెంబర్ మూడు పకడ్బందీగా అమలు చేయాలని అలాగే స్థానికులకు ఉద్యోగ అవకాశాలలో ఆదివాసి గిరిజనులకే అవకాశాలు కల్పించాలని, గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు.మహాసభ ప్రారంభానికి ముందు పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు భూక్యా శ్యామ్ బిగి పిడికిలి జెండాను ఆవిష్కరించారు.అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రణయ్ కుమార్ అమరవీరుల సంతాప తీర్మానం ప్రవేశపెట్టగాసభఏకగ్రీవంగాఆమోదించింది.మహాసభ కొత్తగూడెం కేంద్రంగా మైనింగ్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని, నూతన జాతీయ విద్యా విధానం 2020 రద్దు చేయాలని కోరుతూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని, పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను విడుదల చేయాలని, ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతులు కల్పించాలని, సంక్షేమ హాస్టళ్లకు గురుకులాలకు సొంత భవనాలు నిర్మించి మౌలిక వసతులు మెరుగుపరచాలని, ప్రైవేటు యూనివర్సిటీలను రద్దు చేయాలని, ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలో ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకువచ్చి పకడ్బందీగా అమలు చేయాలని, విద్యా రంగంలో ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఏడో గ్యారెంటీ ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాలని పలు తీర్మానాలను సభ ఆమోదించింది. సభ అనంతరం పట్టణంలో వర్తక సంఘ భవన్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ విద్యార్థి ప్రదర్శన నిర్వహించడం జరిగింది.ఈ సభలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ జిల్లా అధ్యక్షుడు గౌని నాగేశ్వరరావు టి.పి.టి.ఎఫ్ నాయకులు శివ పూర్వ రాష్ట్రనాయకులు జె సీతారామయ్య తదితరులు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో వెంకటేష్ ప్రేమ్ కుమార్ సాగర్ భాస్కర్ సిద్దు వరుణ్ జస్వంత్ వినయ్ సురేందర్ ప్రేమ్ కుమార్ మరియు జిల్లాలోని వివిధ మండలాల విద్యార్థి ప్రతినిధులు హాజరయ్యారు.

# డ్రగ్స్ మహమ్మారిని నిర్మూలిద్దాం: కలెక్టరేట్‌లో ప్రతిజ్ఞ కార్యక్రమం





ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం డ్రగ్స్ రహిత సమాజం నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు బాధ్యతగా ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పిలుపునిచ్చారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో “నషా ముక్త భారత్ అభియాన్” 5వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని, కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి. వేణు, డీసీపీ కరుణాకర్ కలిసి జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బందితో మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,, మాదకద్రవ్యాల వ్యసనం ప్రస్తుత కాలంలో యువత భవిష్యత్తును దెబ్బతీస్తున్న అత్యంత ప్రమాదకర మహమ్మారి అని పేర్కొన్నారు. డ్రగ్స్ వ్యసనం వ్యక్తి ఆరోగ్యానికే కాకుండా కుటుంబాలకూ, సమాజానికీ నష్టకరమని హెచ్చరించారు. సరదా పేరుతో ఎటువంటి చెడు అలవాట్లకు లోనుకాకుండా, మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని యువతకు సూచించారు. డ్రగ్స్ సరఫరా, అమ్మకం, కొనుగోలు వంటి అక్రమ కార్యకలాపాల గురించి సమాచారం తెలిసిన వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని చెప్పారు.డ్రగ్స్ రహిత భారత నిర్మాణంలో ప్రభుత్వంతో పాటు ప్రజలు కూడా చురుకుగా పాల్గొంటేనే అసలు మార్పు సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అందరికీ మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించి కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ బి. వనజ, ఏసీపీ గజి కృష్ణ, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఖాజిపల్లి గ్రామం లో 72వ అఖిలభారత సహకార సంఘుల వారోత్సవాలు





ప్రజా గొంతుక భీమారం మండల ప్రతినిధి చంద్రశేఖర్ నాంపల్లి: భీమారం మండలం కాజిపల్లి గ్రామంలో 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు శ్రీకృష్ణ యాదవ సొసైటీ కాజిపల్లి తెలంగాణ రాష్ట్ర గొర్రె మేకల పెంపకవృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ అధ్యక్షతన సహకార సంఘాల అధ్యక్షులకు ప్రశంస పత్రాలతో సత్కరిస్తూ ప్రభుత్వ సంక్షేమం సబ్సిడీ పథకాలని ఎలా సద్వినియోగం చేసుకోవాలో వాటిపై అవగాహనలు చేస్తూ వృద్ధులకు వంద మందికి చలికాలం బ్లాంకెట్స్ పంపిణీ చేయడం జరిగిందని ఈ కార్యక్రమానికి ముఖ్యులు డి సి ఓ సత్యనారాయణ ఆర్డీవో శ్రీనివాసరావు ఏసిపి వెంకటేశ్వర్లు పశుసంవర్ధక శాఖ డాక్టర్ రాకేష్ మాట్లాడుతూ సహకార సంఘాలు భారతశం లో దేశపు మొట్టమొదటి ప్రధాని చాచా నెహ్రూ కార్మికుల కోసం బడుగు బలహీన వర్గాల కోసం నెహ్రూ గారు సహకార సంఘాల రుణాలు ఇచ్చి సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పడాలని ఉద్దేశంతో సహకార సంఘాలకు ఎన్సీడీసీ నాబార్డ్స్ లోను ద్వారా సంఘాల అభివృద్ధి కోసం కృషి చేశారు. అని అన్నారు అనంతరం డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ మాట్లాడుతూ సహకార సంఘ వారోత్సవాలకు భోజన కార్యక్రమానికి సహకరించిన పోలంపల్లి మాజీ సర్పంచ్ దర్శనాల రమేష్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ సహకార సంఘాలు ప్రభుత్వానికి వారధి లాగా పని చేస్తాయని సహకార సంఘాలకు ప్రతి బడ్జెట్లో 5000 కోట్లు కేటాయించి రాష్ట్రం లోని సహకార సంఘాల అభివృద్ధి కోసం 75% సబ్సిడీతో లోన్లు మంజూరు చేయాలని. 50 సంవత్సరాలు దాటిన ప్రతి కాపరికి 5 వేల రూపాయల పింఛన్ మంజూరు చేయాలని ప్రమాదవశాత్తు మరణించిన కాపరులకు 10 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని మరియు పశువులకు గొర్రెలకు మేకలకు 8 వేలు ఇవ్వాలని బర్రెలు ఆవులు ఎద్దులు కు 50,000 ఇవ్వాలని. ప్రాథమిక గొర్రెల పెంపకదారుల సంఘాలకు ఫామ్ ఫామ్ హౌస్ లు కేటాయించి పాడి పశువులు గొర్రెలు మేకలు కాపరులకు ఫారెస్ట్ అధికారులు వేధింపులు అరికట్టి వారికి జీవో నెంబర్ 559 సవరించి వారికి అడవిలో మేపుకొనుటకు హక్కులు కల్పించాలని ప్రతి జిల్లా కేంద్రం లో మాంసవిక్రియ కేంద్రం ఏర్పాటు చేసి 5 ఎకరాల భూమిని కేటాయించాలని ప్రతి నియోజకవర్గంలో 1 ఎకరం స్థలం కేటాయించి అందులో కమ్యూనిటీ హాల్ ప్రతి మండలల్లో పశువుల కోసం వారసంత 1ఎకరం కేటాయించాలని వలస వెళ్లి కాపరులకు నాణ్యమైన గుడారాలు ఎల్ఈడి లైట్స్ 80% సబ్సిడీతో ట్రాలీ బొలోరాలు ఇవ్వాలని. సహకార సంఘాలను విభజన చేసి సహకార సంఘాలకు ప్రతి జిల్లాలో ఎన్నికలు జరపాలని చిన్నాభిన్నమై వృత్తిదారులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా తగిన న్యాయం చేయాలని చదువుకున్న యువతి యువకులకు పశుసంవర్ధక శాఖలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పాల ఉత్పత్తి అభివృద్ధి కోసం మినీ పాల డైరీలకు 80% సబ్సిడీ ఇవ్వాలని ప్రభుత్వ అధికారులకు వివరించారు సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ప్రాథమిక సహకార సంఘాలకు తగిన న్యాయం చేస్తామని అన్నారు. అనంతరం కులుముల ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధులకు బ్లాంకెట్స్ పంపిణీ చేయడం జరిగింది సమావేశంలో మంచిర్యాల జిల్లా గొర్రె కాపరుల సంఘం అధ్యక్షులు చేగుంట రాజన్న యాదవ్ జిల్లా బీసీ ఉద్యమ నాయకులు డాక్టర్ చుంచు రాజు కిరణ్ డాక్టర్ చుంచు గురువయ్య డాక్టర్ ఎంకే రాజేష్ ముదిగిరి కొమరన్న నియోజకవర్గం అధ్యక్షులు పోతం సమ్మన్న యాదవ్ మెండే మల్లేష్ యాదవ్ కాట వేణి మహేష్ యాదవ్ కొమ్ము శ్రీనివాస్ యాదవ్ వేల్పుల పర్వతాలు యాదవ్ కొమ్ము దుశాంత్ కుమార్ యాదవ్ యూత్ అధ్యక్షులు బోయిని మల్లేష్ యాదవ్ శ్రీనివాస్ యాదవ్ దయ్యాల రాజన్న సిర్రం రాజన్న సంధన వేణి మల్లేష్ దాడి రాజబాబు ఉప్పమల్ల శ్రీనివాస్ గట్టు మహేష్ యాదవ్ అల్లంల సదానందం యాదవ్ అరిగెల చందు యాదవ్ కొత్త సత్తిరెడ్డి ఫక్రుద్దీన్ కొమ్ము సురేందర్ రాజశేఖర్ యాదవ్ మద్దూరి గట్టయ్య యాదవ్ లింగరాజు యాదవ్ సిర్రం పోచన్న ఎంపీటీసీలు సర్పంచులు మహిళలు నాయకులు పాల్గొన్నారు.



# ఆవుల రాజిరెడ్డి చేతుల మీదుగా ఎల్ఓసి అందజేత.

రాష్ట్ర నాయకులు చింతల కర్ణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో,శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 18 :మెదక్ జిల్లా.శివంపేట మండల కొంతన్ పల్లి గ్రామానికి చెందిన గున్నాల రమ్యశ్రీ కి ఎల్ఓసి మంజూర్ జరిగింది. నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి సహకారంతో, చింతల కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో 2,50,000 రెండు లక్షల యాభై వేల రూపాయలు ఎల్ఓసి నీ అందచేశారు.మరియు వెల్దుర్తి మాజీ ఎంపీపీ నరేందర్ రెడ్డి,మరియు కాంగ్రెస్ కార్యకర్తలు సీకేర్ యువజన సభ్యులు పాల్గొనడం జరిగింది.



# మల్లన్న స్వామి దేవాలయంను సందర్శించిన డిఎస్పి

జగిత్యాల జిల్లా నవంబర్ 18 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం మల్లన్న పేట గ్రామంలో మల్లన్న స్వామి దేవాలయం ను గౌరవ జగిత్యాల డిఎస్పి సందర్శించి రాబోయే మల్లన్న జాతర భద్రత ఏర్పాట్ల గురించి పర్యవేక్షించారు. వీరు వెంట ధర్మపురి సిఐ రామ్ నరసింహారెడ్డి కూడా మల్లన్న పేట మల్లన్న స్వామి జాతర భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ స్థానిక ఎస్ఐ మరియు పోలీస్ సిబ్బందికి, మల్లన్న పేట జాతర సందర్భంగా తీసుకోవాల్సిన భద్రత ఏర్పాట్ల గురించి, ట్రాఫిక్ రెగ్యులరైజేషన్ గురించి , జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు . మరియు జాతరకు వచ్చే భక్తులు ప్రశాంతమైన వాతావరణంలో జాతర నిర్వహించుకోవాలని తెలియజేసారు

# టెక్నాలజీతో ముందుకు, వ్యసనాలకు దూరంగా ఉండాలి- అదనపు కలెక్టర్ డి, వేణు




ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి ప్రభుత్వ కళాశాలలో మంగళవారం నిర్వహించిన నషా ముక్త్ భారత్ ఐదేళ్ల వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న అదనపు కలెక్టర్ దాసరి వేణు మాట్లాడుతూ, విద్యార్థులు చదువులో రాణించి సమాజ అభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. 4జి, 5జి, 6జి టెక్నాలజీలు వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ యుగంలో వాటిని సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలని కోరారు. చెడు వ్యసనాలు వ్యక్తిత్వాన్ని దెబ్బతీస్తాయని, క్రమశిక్షణతో జీవనం అలవర్చుకొని తల్లిదండ్రులు, గురువులు, సమాజానికి పేరు తీసుకురావేలా విద్యార్థులు ప్రవర్తించాలని సూచించారు. డ్రగ్స్ మహమ్మారి యువత భవిష్యత్తును చీకట్లలోనికి నెడుతుందన్నారు. డ్రగ్స్ నిర్మూలనలో ప్రతి ఒక్కరూ సంఘటితంగా పోరాడితేనే సమాజం మాదకద్రవ్యాల ముప్పు నుండి బయటపడగలమని అనంతరం విద్యార్థులతో డ్రగ్స్‌కు దూరంగా ఉండే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ వనజ, ఆర్డీవో గంగయ్య, ఎంఈఓ సురేందర్, సిడిపిఓ కవిత, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ రవీందర్ రెడ్డి, సూపరింటెండెంట్ రాజయ్య, ఎఫ్ఆర్ఓ స్వర్ణలత, కమ్యూనిటీ ఎడ్యుకేటర్ శ్యామలతో పాటు మహిళా, శిశు సంక్షేమ శాఖ సిబ్బంది, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 19 నవంబర్ 2025



## రామగుండం అభివృద్ధి పనులపై కలెక్టర్ హర్ష కఠిన సందేశం

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం నగర అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. మంగళవారం రామగుండం మున్సిపల్ కార్యాలయంలో కార్పొరేషన్ పనితీరుపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ అరుణ శ్రీ (లోకల్ బాడీస్) పాల్గొన్న సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. టీ.యూ.ఐ.డి.ఎఫ్ క్రింద ప్రభుత్వం విడుదల చేసిన నిధులను సమర్థవంతంగా వినియోగించి పనులు సకాలంలో నాణ్యతతో పూర్తికావాలన్నారు. ఇంజినీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పనులను నిరంతరం పరిశీలించాలని ఆదేశించారు. కార్పొరేషన్ పరిధిలో ఆదాయ వనరులను పెంచేందుకు చర్యలు తీసుకుని, ఆస్తి పన్ను 100 శాతం వసూలు చేయాలని సూచించారు. వ్యాపారస్తుల ట్రేడ్ లైసెన్సులు సకాలంలో రీన్యువల్ అయ్యేలా కఠినంగా వ్యవహరించాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణలో ఏ మాత్రం నిర్లక్ష్యం ఉండకూడదని, రోడ్లపై చెత్త పేరుకుపోకుండా శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. నగరంలో ఒక్క ప్లాస్టిక్ కవర్ కూడా పడకుండా పర్యవేక్షణ బలోపేతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఈఈ మున్సిపల్ రామన్ సహా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఇరాక్ లో ఉన్న తన భర్తమృతదేహాన్ని తెప్పించాలని ప్రజావాణిలో వినతి




జగిత్యాల జిల్లా నవంబర్ 18 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం నేరేళ్ల గ్రామానికి చెందిన గుర్రం సురేష్ ఉపాధి కోసం ఇరాక్ లోని హేవ కంపెనీలో పనిచేస్తుండగా ఈ సంవత్సరం సెప్టెంబర్ 3న ప్రమాదవశాత్తు మరణించాడు. రెండు నెలలు గడుస్తున్నప్పటికీ మృతుదేహం రాకపోవడంతో త్వరగా వచ్చేలా చర్యలు తీసుకోవడంతో పాటు హేవ కంపెనీ నుండి సరైన నష్టపరిహారం అందే విధంగా చూడాలని బాధితుని భార్య సమత మరియు బంధువులతో కలిసి బీసీ సంఘం జిల్లా నాయకుడు , న్యాయవాది జాజాల రమేష్ సహకారంతో హైదరాబాద్ లో సీఎం ప్రజా వాణిలో వినతి పత్రం అందించారు. భార్య, ఇద్దరు పిల్లలు , వృద్ధాప్యంలో ఉన్న తల్లి చాలా రోజుల నుండి ఆవేదన చెందుతున్నారని అధికారుల ముందు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ,కేంద్ర హోం సహాయ శాఖ మంత్రి బండి సంజయ్, నిజామాబాద్ ఎంపీ అరవింద్ , తెలంగాణ ఎన్నారై అడ్వైజరీ కమిటీ వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డి లకు విన్నవించినట్లు కుటుంబ సభ్యులు మీడియాకు తెలిపారు.

## 2026 జాతరకు సిద్ధం కావాలి: భక్తుల సౌకర్యాలే ప్రాధాన్యం జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం 2026 జనవరిలో జరగనున్న సమ్మక్క%–%సారలమ్మ జాతరను భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. మంగళవారం ఆయన గోదావరిఖని, అంతర్గాం మండలంలోని గోలివాడలో జాతర ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి రెండు సంవత్సరాలకు నిర్వహించే ఈ ఘనోత్సవానికి లక్షలాది భక్తులు హాజరవుతారని, భక్తుల రాకపోకలు, వసతులు, భద్రత, పారిశుధ్యం వంటి అంశాల్లో ఎటువంటి లోపాలు ఉండకుండా ముందస్తు ప్రణాళికలతో అన్ని పనులు పూర్తిచేయాలని సూచించారు. గోదావరిఖనిలో సింగరేణి ఆధ్వర్యంలోని పనులను వేగవంతం చేసి, మున్సిపల్ పరిధిలో చేపట్టాల్సిన పనులకు టెండర్లు వెంటనే పూర్తి చేసి పనులు ప్రారంభించాలని ఆదేశించారు. డిసెంబర్ చివరి నాటికి జాతర ఏర్పాట్లు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. గద్దెల వద్ద భక్తుల కోసం పార్కింగ్, క్యూలైన్లు, తాగునీరు, టాయిలెట్లు, షాపింగ్ ఏర్పాట్లు వంటి ప్రతిపాదనలు సమగ్రంగా సిద్ధం చేయాలని సూచించారు. జాతర సమయంలో పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యతనిస్తూ ప్రతిరోజూ చెత్తను తొలగించే బృందాలు, సాయంత్రం నుంచి ఉదయం వరకు నిరంతరాయ విద్యుత్ దీపాలంకరణ, అవసరమైన చోట జనరేటర్లు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. పోలీస్, రెవెన్యూ, పంచాయతీరాజ్, దేవాదాయ, నీటిపారుదల శాఖల అధికారులు సంపూర్ణ సమన్వయంతో పని చేసి భక్తులకు అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ సందర్శనలో అసిస్టెంట్ కమిషనర్ ఎండోమెంట్స్ సుప్రియ, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, ఎంపీడీవో, ఎంపీఓ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి




మున్సిపల్ కమిషనర్ రవీందర్ప్రజా గొంతుక ప్రతినిధి (ఇంద్రాల హరీష్ ),కోరుట్ల నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమములో భాగంగా కోరుట్ల పట్టణ లో మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాదకద్రవ్య రహిత సమాజం కోసం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మున్సిపల్ కమీషనర్ రవీందర్ మాట్లాడుతూ యువశక్తి అనేది సమాజం మరియు దేశం అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. అందువల్ల పెద్ద సంఖ్యలో యువత మాదకద్రవ్య రహిత భారతదేశ ప్రచారంలో పాల్గొనడం చాలా అవసరం అని వివరించారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ డి.ఈ సురేష్, టీ.పీ.ఓ ప్రవీణ్ కుమార్,మేనేజర్ శ్రీనివాస్, 200 ఎస్.ఎచ్.జి మహిళలు మున్సిపల్ సిబ్బంది, మరియు పెద్ద సంఖ్యలో పట్టణ ప్రజలు పాల్గొని ప్రతిజ్ఞ చేశారు.

## మాజీ సర్పంచ్ మృతి అంతిమయాత్రలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు



ప్రజా గొంతుక ప్రతినిధి (ఇంద్రాల హరీష్),కోరుట్ల కోరుట్ల మండలం చిన్న మెట్టుపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఆకుల రాజలింగం గౌడ్ మంగళవారం మృతిచెందగా విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడ కృష్ణారావు హు టాహుటిన చిన్న మెట్టుపల్లి గ్రామం వెళ్లి మృతుడి పార్థివ దేహానికి శ్రద్ధాంజలి ఘటించి అనంతరం జరిగిన అంతిమయాత్రలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు పన్నాల అంజిరెడ్డి మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు బోయినపల్లి సత్యనారాయణ రావు మాజీ ఉపసర్పంచ్ విట్టల రవీందర్ రెడ్డి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆర్మూర్ గంగాధర్ బుల్లె నరసయ్య సంధి రెడ్డి అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు



## సాయిబాబా కాలనీ శివాలయంలో కార్తీక మాస ప్రత్యేక పూజలు

అంచ రాములు ముదిరాజ్ దంపతుల వ్యవస్థాపకత్వంలో అభిషేకాలు %–% అన్నదానంషాద్‌నగర్, నవంబర్ 18 (ప్రజా గొంతుక):కార్తీక మాసం ప్రత్యేకతను పురస్కరించుకుని షాద్‌నగర్ పట్టణంలోని సాయిబాబా కాలనీ శ్రీ శివాలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నాయకులు అంచ రాములు ముదిరాజ్%–%శ్రీమతి దంపతులు భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివారికి అభిషేకాలు, అలంకరణలు చేసి దేవాలయంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. కాలనీ మహిళలు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు, దీపారాధనలో పాల్గొన్నారు. అనంతరం అంచ రాములు ముదిరాజ్ దంపతులు భక్తులకు అన్నసమారాధన, తీర్థప్రసాదం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అంచ రాములు మాట్లాడుతూ"ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో ప్రత్యేక పూజలు, చివరి రోజున అన్నదానం నిర్వహించడం మా కుటుంబ పరంపర. శివయ్య ఆశీస్సులతో మా కుటుంబం సుఖశాంతులతో ఉండాలని, అలాగే పదిమందికి సహాయం చేయాలనే సంకల్పంతో ఈ సేవలు చేస్తున్నాం," అని తెలిపారు. కార్యక్రమంలో సాయిబాబా కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు, మాజీ కౌన్సిలర్ పులిమామిడి శ్రీశైలం గౌడ్, డా. వెంకన్నబాబు, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మంగ మాధవ్ ముదిరాజ్, జర్నలిస్టులు బైరమోని మహేష్, దిర్శనం శంకర్, సిటీ కేబుల్ మల్లేష్, షాద్‌నగర్ చెస్ అకాడమీ కోచ్ వారణాసి జగన్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన మాచర్ల సంతోష్ కుమార్



చౌటుప్పల్ :(ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన యువకుడు ఎర్రగుంట లింగస్వామి అనారోగ్య పరిస్థితుల్లో మరణించడం జరిగింది. అతని కుటుంబ సభ్యులను కొయ్యలగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మాచర్ల సంతోష్ కుమార్ పరామర్శించి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎర్రగుంట సర్వయ్య,ఎర్రగుంట వెంకటేశం,గడ్డం అశోక్,గుర్రం రాఘవేంద్ర,ఊదరి నరసింహ, ఎర్రగుంట శంకర్,ఎర్రగుంట బాబు ,పుష్పాకబిక్షపతి ,మల్లేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కవి అందెశ్రీ మరణం సాహితీ లోకానికి తీరని లోటు : భూపతి సారయ్య



మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గౌతమ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు భూపతి సారయ్యమాట్లాడుతూ ఇటీవలనే మరణించిన అందెశ్రీ తెలంగాణ సాహితి వేత్త, కవి, గాయకుడు తన పాటలతో మనిషి జీవితాన్ని స్పృశిస్తూ మైమరిపించే విధంగా ఎన్నో పాటలురచించిన మన అందెశ్రీ మనల్ని వదిలి ఇంత తొందరగా వెళ్లిపోవడం అన్నది సాహితీ లోకానికి తీరని లోటు. అంతే కాకుండాతెలంగాణ ఉద్యమంలో తన అక్షరాన్ని ఇంధనం గా మార్చి ప్రజల్లో నిత్యం చైతన్యాన్ని జలింపజేసిన గొప్ప యోధుడు అందెశ్రీ అని కొనియాడారు. తదనంతరం అందెశ్రీకి ఘన నివాళులర్పించారు

## పెగడపల్లి మండలంలో కళ్యాణ లక్ష్మి సియంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



జగిత్యాల జిల్లా నవంబర్ 18 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా పెగడపెల్లి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి మరియు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి గారు మొత్తం 13 లక్షల 15 వేల రూపాయల విలువ గల 13 కళ్యాణ లక్ష్మి చెక్కులు, అలాగే 9 లక్షల 44 వేల రూపాయల విలువ గల 53 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు అధికారులు పాల్గొన్నారు.

## కండే గారి ఆంజనేయులు సేవలు వెలకట్టలేవి.



శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 18: మెదక్ జిల్లా. శివంపేట మండలం, రత్నాపూర్ గ్రామ వాస్తవ్యులు, కండే గారి ఆంజనేయులు, గ్రామ అభివృద్ధి ధ్యేయంగా, పార్టీలకు అతీతంగా, గ్రామ ప్రజల సమస్యలను తీర్చడంలో ముందుంటున్నాడు. గ్రామంలో నీటి సమస్యను, డ్రైనేజీ సమస్యను, ఆలయ నిర్మాణానికి తన వంతు ఆర్థిక సహాయం అందించడం, గ్రామ ప్రజలకు చేదోడు చేదోడు వాదోడుగా, గ్రామ ప్రజల కష్టసుఖాలను పాల్పంచుకుంటూ, అన్న అంటే నేనున్నానంటూ, భరోసా కల్పిస్తున్న యువ నాయకుడిగా చెప్పుకోవచ్చు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం వస్తే, గ్రామ ప్రజల ఆశీర్వాదంతో, తప్పకుండా పోటీ చేస్తానని పత్రిక ప్రకటనలో తెలిపారు. సాధారణ మధ్యతరగతి కుటుంబంలో జన్మించి కష్ట సుఖాల విలువ తెలిసిన యువ నాయకుడిగా, 24 గంటలు గ్రామంలోనే ఉంటూ ప్రజల సమస్యలను తీర్చడంలో ముందుంటానని అన్నారు. ఒక అవకాశం ఇస్తే రత్నాపూర్ గ్రామాన్ని మెదక్ జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతానని అన్నారు. దాదాపుగా గ్రామ అభివృద్ధికి సుమారుగా తన సొంత డబ్బులు ఎనిమిది లక్షల వరకు ఖర్చు చేయడం జరిగింది.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## యువతను రక్షించేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు - సిపి అంబర్ కిషోర్ ఝా



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం, సరఫరా, అమ్మకం వంటి అక్రమ కార్యకలాపాలను పూర్తిగా అరికట్టే దిశగా ప్రభుత్వం చేపడుతున్న "నషా ముక్త్ భారత్" కార్యక్రమంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని. యువతను డ్రగ్స్ ప్రభావం నుంచి దూరంగా ఉంచడం కోసం ప్రజల సహకారం అత్యంత కీలకమని, ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా ఈ పోరాటంలో భాగం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది, సీపీఓ సిబ్బందితో కలిసి మాదకద్రవ్యాల నిర్మూలనకు సంబంధించిన ప్రతిజ్ఞ చేశారు. డ్రగ్స్ వల్ల యువత భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందనీ, కుటుంబాలు దారుణ పరిణామాలను ఎదుర్కొంటున్నాయని కమిషనర్ పేర్కొన్నారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని సూచించారు. ఎక్కడైనా మాదకద్రవ్యాల విక్రయం, వినియోగం గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.యువతలో అవగాహన పెంచేందుకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో స్కూళ్లు, కాలేజీలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే గంజాయి అక్రమ రవాణా, నిల్వ, సరఫరాపై కఠిన నిఘా పెట్టి నేరగాళ్లను పట్టుకుంటున్నామని చెప్పారు. మత్తుకు బానిసలైన వారిని కౌన్సిలింగ్ చేయడం, తల్లిదండ్రులను పిలిపించి రిహాబిలిటేషన్ సెంటర్లకు పంపించడం ద్వారా పునరావాసం కల్పిస్తున్నామని వివరించారు. నషా ముక్త్ భారత్ సాధనలో ప్రజలు, యువత సహకారం అత్యంత కీలకమని, డ్రగ్ల నిర్మూలనలో రామగుండం పోలీస్‌లు మరింత కఠిన చర్యలు తీసుకుంటారని కమిషనర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ఏవో శ్రీనివాస్, ఇన్స్పెక్టర్లు రాజేంద్ర ప్రసాద్, చంద్రశేఖర్ గౌడ్, బాబురావు, నార్కోటిక్ వింగ్ ఇన్స్పెక్టర్ రాజ్‌కుమార్, ఆర్ఐలు శ్రీనివాస్, వామనమూర్తి తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులతో భోజనం, పీహెచ్ సీ లో సేవల

## పరిశీలించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష





ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం అంతర్గాం మండలం ఎల్లంపల్లిలోని కేజీబీవీ పాఠశాల, అంతర్గాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ( పి హెచ్ సి ) లను మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా పరిశీలించారు. విద్యార్థినుల సమగ్ర అభివృద్ధి కోసం పటిష్ట చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కేజీబీవీ పాఠశాలలో బోధన, వసతి, విద్యార్థినుల అకాడెమిక్ ప్రగతి మొదలైన అంశాలను వివరంగా పరిశీలించిన కలెక్టర్, సిలబస్‌ను నిర్ణీత పూర్తి చేయాలని, పదో తరగతి ఫలితాల మెరుగుదలకు ఉపాధ్యాయులు ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని ఆదేశించారు. విద్యార్థినుల కోసం స్టడీ అవర్స్‌ను తప్పనిసరి చేయాలని, ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా వంటి డిజిటల్ లర్నింగ్ ప్లాట్‌ఫామ్‌లను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. చలి తీవ్రత దృష్ట్యా హాస్టల్‌లలో వాటర్ హీటర్లు సిద్ధంగా ఉంచాలని, అవసరమైన వాటిపై వెంటనే ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ విద్యార్థులతో కలిసి భోజనం చేసి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు.తరువాత అంతర్గాం పీహెచ్ సి ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, ఔట్‌పేషెంట్ వివరాలు, అందిస్తున్న వైద్యసేవలు, మందుల స్టాక్ తదితరాలను పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందేలా వైద్య సిబ్బంది మరింత శ్రద్ధ వహించాలని సూచించారు.ఈ పర్యటనలో ఎస్.ఓ కల్పన, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వైద్య అధికారి ఉదయ్ కిరణ్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.




## మాదక ద్రవ్యాలనిర్మూలనపై ద్యార్థులకు అవగాహన

ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం: దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు స్త్రీ-శిశు సంక్షేమశాఖ, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్. కృష్ణవేణి అధ్యక్షత వహించగా స్త్రీ%-%శిశు సంక్షేమ శాఖ సూపర్వైజర్ జి. సౌమ్య, స్టూడెంట్ కౌన్సిలర్ కె. పి.డి వరరాజు విద్యార్థులచే మాదకద్రవ్యాల నిర్మూలన ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని కళాశాల ప్రిన్సిపల్ విద్యార్థులకు సూచించారు. అదేవిధంగా సూపర్వైజర్ జి. సౌమ్య మాట్లాడుతూ డ్రగ్స్ యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాయని, గ్రామాల్లో యువత కూడా మాదకద్రవ్యాలపై అవగాహన కలిగి వాటిపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మల్లెల శ్రీనివాసరావు, అధ్యాపక%-%అధ్యాపకేతర సిబ్బంది, సూపర్వైజర్లు పి. రాజేశ్వరి, శ్రీమతి కె. సుశీల, అంగనవాడి టీచర్ ఎల్. గజలక్ష్మి పాల్గొన్నారు.

## వ్యవసాయ మరియు ఉద్యాన శాఖ అధికారులతో కలిసి మిరప తోటలను పరిశీలించిన కృషి విజ్ఞాన కేంద్రం వైరా శాస్త్రవేత్తలు..



ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు బ్రాహ్మణపల్లి గ్రామం బోనకల్ మండలం మరియు సిరిపురం గ్రామం మధిర మండలంలో మిరప తోటలను కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయ మరియు ఉద్యాన శాఖ అధికారులతో కలిసి పరిశీలించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు సుచరిత దేవి పావని చైతన్య మరియు ఉద్యాన శాఖ అధికారి ఏ విష్ణు మరియు బోనకల్ వ్యవసాయ అధికారి వినయ్ వ్యవసాయ విస్తరణ అధికారి హుస్సేన్ మధిర మండల వ్యవసాయ అధికారి సాయి దీక్షిత్ మరియ వ్యవసాయ విస్తరణ అధికాకారులు జిష్ణు, గురుమూర్తి మరియు మిరప రైతులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో మిరపలో కొమ్మ ఎండు తెగులు, వేరుకుళ్ళు తెగులు నల్ల తామర పురుగులు ఆశించడం జరుగుతుంది.కొమ్మ ఎండు తెగులు నివారణకు అజాక్సిస్ట్రోబిన్ లేదా ట్రిఫ్లాక్సిస్ట్రోబిన్ వంటి మందులతో పాటుగా ప్లాంటోమైసిన్ కలిపి పిచికారి చేసుకోవాలని చెప్పారు.వేరు కుళ్ళు తెగులు నివారణకు ట్రైకోడెర్మా విరిడి కల్చర్ను వాడాలని సూచించారు.ట్రైకోడెర్మా విరిడి ని ఎటువంటి ఎటువంటి రసాయనక ఎరువులతో కలపకూడదు.లేదా కాపర్ ఆక్సి క్లోరైడ్ లేదా కాపర్ హైడ్రాక్సైడ్ మందులను ప్లాంటోమైసిన్ కలిపి మొక్క యొక్క వేర్లు తడిచే విధంగా భూమిలో పోయాలని సూచించారు. నల్ల తామర పురుగులు గత మూడు నాలుగు సంవత్సరాలుగా నల్ల తామర పురుగులు మిరపలో ఆశించడం జరుగుతుంది, ఈ పురుగు యొక్క ఉధృతి ఇప్పుడిప్పుడే గమనించడం జరుగుతుంది. కావున నల్ల తామర పురుగుల నివారణకు వేప నూనెతో పాటుగా థాయోమితాక్షం లేదా ఇమిడక్లోప్రిడ్ ఫిప్రోనిల్ 40 శాతం లేదా ఫిప్రోనిల్ 80% వంటి మందులను వేప నూనెతో పాటు కలిపి పిచికారి చేసుకోవాల్సిందిగా సూచించారు. అలాగే మొక్కకు సూక్ష్మ పోషకాలు ముఖ్యంగా బోరాన్ మరియు మెగ్నీషియం 15 రోజులకు ఒకసారి పిచికారి చేసుకోవాలని సూచించడం జరిగింది.

## డాక్టర్ శిగ రవీందర్ కు 2025 ఐకాన్ అవార్డు




ప్రజా గొంతుక న్యూస్, (నవంబర్ 18)సూర్యాపేట: పట్టణానికి చెందిన సిగ లక్ష్మయ్య,మణెమ్మ ల ద్వితీయ కుమారుడు డాక్టర్ సిగ రవీందర్ త్రేతా యుగ్ ఫౌండేషన్ వారు అందించే ప్రతిష్టాత్మకమైన నేషనల్ ఐకాన్ అవార్డు 2025 కి ఎంపికయ్యారు. భారతదేశంలోని టాప్ 100 ప్రొఫెసర్లను గుర్తించి ఈ అవార్డును ప్రధానం చేస్తారు. డాక్టర్ రవీందర్ కు దీంతో త్రేతా యుగ్ ఫౌండేషన్ నుంచి లభించిన మూడవ అవార్డు. ఇండియాలోని టాప్ ఐకాన్ ప్రొఫెసర్-2025 లో తనకు గుర్తింపు రావడం ఎంతో ఆనందంగా ఉందని, నీతి అయోగ్ సంస్థ చే గుర్తించబడిన ఈ ప్రఖ్యాత సంస్థ నుండి తనకు ఈ అవార్డు లభించడం వ్యక్తిగతంగానే కాకుండా తెలంగాణ రాష్ట్రానికి, తెలంగాణ విశ్వవిద్యాలయానికి ఈ అవార్డు నీ అంకితం చేస్తున్నానని ఆయన ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు. ఈ అవార్డు రావడం పట్ల తల్లిదండ్రులు, సతీమణి స్వరూపారాణి, త్రయాక్స్,సహోదరీ ఉషశ్రీ, సూర్యాపేట మాజీ జడ్పి వైస్ చైర్మన్ గోపగాని వెంకట్ నారాయణ గౌడ్ , సూర్యాపేట అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాతి సవేందర్ కుమార్ , సోదరులు పృధ్వి కుమార్, దుర్గాప్రసాద్, రాజేశ్వరి, కార్తికేయ, భావన, సందీప్, చందన, బెల్లంకొండ వెంకట నారాయణ, సుజాత, స్రవంతి, ప్రభుజి, బూర మట్టయ్య గౌడ్ , శశిధర్ శిరీష లు అభినందనలు తెలిపారు.



## మాదక ద్రవ్యాల కు దూరంగా ఉండండి

ఎస్సై శ్రీనివాస్ గౌడ్ ప్రజాగొంతుక (పాపన్నపేట, నవంబర్ 18) మాదకాద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని, పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ సూచించారు మంగళవారం పాపన్నపేటప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాలు, బాల్య వివాహాలకు సంబంధించిన విషయాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ, మాదకద్రవ్యాల పైన ప్రతిజ్ఞ చేయించారు. బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాలను, కౌమార దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలు మరియు బాల్య

### వివాహాల గురించి విద్యార్థులకు అవగాహన:





ప్రజాగొంతుక (పాపన్నపేట నవంబర్ 19) ప్రభుత్వ జూనియర్ కళాశాల పాపన్నపేట లో విద్యార్థులకు మాదక ద్రవ్యా లు మరియు బాల్య వివాహాలకు సంబంధించిన విషయాల పట్ల అవగాహన కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ నర్సింలు అధ్యక్షతన, కళాశాల స్టూడెంట్ కౌన్సిలర్ సంతోష్ కుమార్ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ నర్సింలు మాట్లాడుతూ విద్యార్థులు కెరీర్ పైన ఫోకస్ చేయాలనీ , మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. కళాశాల కౌన్సిలర్ సంతోష్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వల్ల జరిగే నష్టాలను వివరిస్తూ, అనంతరం మడకద్రవ్యాల పైన ప్రతిజ్ఞను విద్యార్థులతో చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీడీవో విష్ణువర్ధన్ ఐసిడిఎస్ సూపర్వైజర్ మంజుల,ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పాపన్నపేట మండల ఎంపీడీవో విష్ణువర్ధన్ మాట్లాడుతూ విద్యార్థులకు మంచిగా చదవడం వల్ల కలిగే ప్రయోజనాలను చెపుతూ, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ముఖ్యంగా విద్యార్థినులకు హయ్యర్ ఎడ్యుకేషన్ చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు.జిల్లాఐసిడిఎస్ సూపర్ వైజర్ మంజుల విద్యార్థులను ఉద్దేశించి, బాల్య వివాహాలవల్ల జరిగే నష్టాలను వివరిస్తూ, కౌమారదశలో తీసుకోవలసిన జాగ్రత్తలను సూచించారు. యుక్త వయసులో ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా చదువు పట్ల శ్రద్ధ వహించాలని జాగ్రత్తలు చెప్పారు. అనంతరం విద్యార్థులు పాపన్నపేట గ్రామంలో యాంటీ డ్రగ్స్ కు సంబంధించిన విషయాలను ప్రజలలో అవగాహన కల్పించడం కోసం కళాశాల నుంచి ర్యాలీగా బయలుదేరారు.కళాశాల ప్రిన్సిపల్ నర్సింలు సార్ , స్టూడెంట్ కౌన్సిలర్ సంతోష్ కుమార్ సార్ , అధ్యాపక బృందం, అధ్యాపకేతర బృందం, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు మరియు విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో

### మెరుగైన విద్యాబోధన ప్రిన్సిపల్ ఎన్ శేషుబాబు





భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వాపురం: మండల ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 18 కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెరుగైన విద్యాబోధన అందించడం జరుగుతుందని అశ్వాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ శేషుబాబు అన్నారు మంగళవారం మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్ లో అడ్మిషన్ డ్రైవ్ నిర్వహించారు. అశ్వాపురం జడ్పీ హైస్కూల్ పదవ తరగతి విద్యార్థులకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యాబోధనపై వారికి అవగాహన కల్పించారు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అనుభవం గల అధ్యాపకులు తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో విద్య బోధన అందించడం జరుగుతుందన్నారు. విశాలమైన తరగతి గదులతోపాటు, మినరల్ వాటర్ ప్లాంట్, కళాశాల ఆవరణలో సీసీ కెమెరాలు ఉన్నాయని చెప్పారు. ప్రతి విద్యార్థి ప్రభుత్వ కళాశాలలో చేరాలని వారు సూచించారు ఉచిత పాఠ్య పుస్తకాలతో పాటు, ఎంసెట్, ఈసెట్ కోచింగ్, ఉపకార వేతనాలు అందించడం జరుగుతుందని అన్నారు. కళాశాలలో చేరిన ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని తెలిపారు .కళాశాలలో బైపిసి, ఎంపీసీ, సిఇసి, హెచ్ ఈసీ గ్రూపులు తెలుగు ఇంగ్లీష్ మీడియం లో ఉన్నాయని విద్యార్థులకు వివరించారు. అధిక ఫీజులు చెల్లించి ప్రైవేట్ కళాశాలలో చేరవద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో అశ్వాపురం జడ్పీ హైస్కూల్ హెడ్మాస్టర్ యోగిత వేణి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

## ఆలుబాక గ్రామం లోఇసుక లారీలు అడ్డుకున్నా ప్రజలు





వెంకటాపురం నవంబర్ 18 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి సతీష్ : ములుగు జిల్లా, వెంకటాపురం మండలం, ఆలుబాక గ్రామంలో ప్రజలు పెద్ద ఎత్తున రోడ్ల మీదకు వచ్చి ఇసుక లారీలను అడ్డుకున్నారు. వివరాల్లోకి వెళితే దాదాపు వెంకటాపురం వాజేడు మండలలో 20 ఇసుక ర్యాంపులు నడుస్తూ ఉండగా రోజుకు 2000 లారీల పైననే నడుస్తూ ఉన్నాయి. ఇదే కాక భద్రాచలం చర్ల మండలాల నుంచి కూడా విపరీతంగా లారీలు ఈర్యాంపులకు వచ్చి రోడ్లను ధ్వంసం చేస్తున్నాయి. ఈ రోడ్లమీద వాహనదారులకు ప్రాణాలుఅరిచేతిలో పెట్టుకొని వెళ్లాల్సిన పరిస్థితి.ఇదిలా ఉంటే భద్రాచలం నుంచి కూడా పెద్ద ఎత్తున వాహనాలు ఇదే ఇసుక ర్యాంపులకు పెద్ద ఎత్తున రావడంతో రోడ్లపై విపరీతమైన రద్దీ పెరగడంతో వాయు కాలుష్యం దుబ్బ దుమ్ము దులి ప్రయాణికులు రాకపోకలకి ఇబ్బందిగా మారింది. దీనితో ప్రజలు ప్రతిపక్ష నాయకులు ప్రస్తుత పార్టీలో ఉన్న కార్యకర్తలు అందరూ పెద్ద ఎత్తున రోడ్లమీదకి వచ్చి లారీలను నిలుపుదల చేసి ఈ రోడ్లు ఇలా ఉంటే మమ్మల్ని ఎలా బతకమంటారు.అని ప్రభుత్వాన్ని నిలదీశారు. ధ్వంసమైన రోడ్ల నుండి కొన్ని వేల లారీలు రోజు వెళ్తూ ఉంటే ఆ కాలుష్యం కి అనారోగ్య సమస్యలు పెద్ద ఎత్తున తలెత్తుతున్నాయి. ఇకనైనా సమస్యను పరిష్కరించాలని ప్రస్తుత గవర్నమెంట్ లో ఉన్న ఎమ్మెల్యేలను ముఖ్యమంత్రి గారిని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ రోడ్లను మరమ్మత్తుల చేస్తామని చెప్పబట్టి దాదాపు రెండు సంవత్సరాల గడిచిపోతుంది. కానీ ఇంతవరకు ఒక ట్రక్కు మట్టి కూడా పోసిన పరిస్థితి లేదు . ఇకనైనా ఈ రోడ్ల పరిస్థితులను చూసి రోడ్లు నిర్మించాలని గవర్నమెంట్ ని బిఆర్ఎస్ ప్రతిపక్ష నాయకులు మండల అధ్యక్షుడు గంప రాంబాబు గారు కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొని డిమాండ్ చేశారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం19 నవంబర్2025



## బయోమెడికల్ వ్యర్థాలపై పెద్దపల్లిలో కఠిన చర్యలు - వాణిశ్రీ

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో బయోమెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్‌పై జిల్లాస్థాయి మానిటరింగ్ సమావేశం నిర్వహించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి. వాణిశ్రీ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ఆసుపత్రులు, క్లినిక్స్, డయాగ్నస్టిక్ సెంటర్లు తప్పనిసరిగా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎన్ ఓ సి మరియు అనధీకృత బయోమెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ ఏజెన్సీలతో టై-అప్ కలిగి ఉండాలని సూచించారు. వ్యర్థాలను ప్రభుత్వ గైడ్‌లైన్స్ ప్రకారం సెగ్రిగేషన్ చేసి మాత్రమే డిస్పోజ్ చేయాలని ఆదేశించారు. మున్సిపల్ వ్యర్థాలతో బయోమెడికల్ వ్యర్థాలు కలిపితే జరిమానాలతో పాటు చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇంజనీర్ బిక్షపతి రాష్ట్ర సలహా కమిటీ నిర్ణయించిన రేట్ల ప్రకారం ఛార్జీలు వసూలు చేస్తామని అన్నారు. సమావేశంలో వైద్య, మున్సిపల్ అధికారులు, ఐఎంఏ ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఆకట్టుకున్న మల్దకల్ కేజీబీవీ విద్యార్థుల నృత్య ప్రదర్శన

ప్రజా గొంతుక (మల్దకల్) నవంబర్ 18 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం నిర్వహించిన జిల్లా స్థాయి యువజనోత్సవాల 2025-2026 స్వామి వివేకానంద జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని బాల భవన్లో నిర్వహించిన యువ కళాకారుల ఎంపికలో భాగంగా మంగళవారం మల్దకల్ కేజీబీవీ పాఠశాల,కళాశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో పాఠశాల పియిటి,నృత్య కళాకారిణి రాజేశ్వరి పర్యవేక్షణలో విద్యార్థినులు రేణుక ఎల్లమ్మ పాటకు నృత్యం చేస్తూఅబ్బుర పరుస్తూ ఆకట్టుకునుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ బి.నర్సింగ్ రావు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు కూడా స్వామి వివేకానంద అడుగుజాడలో నడుస్తూ ఆయన ఆలోచన విధానం ప్రకారంగా నడుచుకొని,కష్టపడి చదువుకొని ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణీతలుగా ఉప్పల శ్రీనివాస్ రెడ్డి,అరుణ,తార తదితరులు పాల్గొన్నారు.



## 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో సీసీ రోడ్లు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పినపాక శాసనసభ్యులు ఎమ్మెల్యే. పాయం వెంకటేశ్వర్లు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/ 18ఘనంగా స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు. అనంతరం బూర్గంపాడు మండలం గ్రామపంచాయతీ పరిధిలో గల గౌతమీపురం కాలనీ, నాగినేని ప్రోలు, రెడ్డిపాలెం గ్రామాలలో నిర్మించిన 20 లక్షల రూపాయల అంచనా వ్యయం తో నిర్మించిన సీసీ రోడ్లు ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా బూర్గంపాడు మండల ప్రజలు మాట్లాడుతూ మా ప్రాంతానికి ఎన్నో అభివృద్ధి ఫలాలు తెస్తూ నిరంతరం ప్రజల మధ్యలోనే ఉంటూ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుతున్న పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వ. ప్రసాద్ , ఎంపీడీవో. జమల రెడ్డి , పి ఆర్ డి ఈ. వెంకటేశ్వర్లు , పి ఆర్ ఏ ఈ చారి , ప్రభుత్వాధికారులు, మండల అధ్యక్షులు దుగ్గంపూడి కృష్ణారెడ్డి , మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఎస్.ఈ గంగాధర్ సారధ్యంలో పెద్దపల్లి జిల్లా అగ్రస్థానంలో



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకల్ల వీరేశం ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలోని 16 జిల్లాల అక్టోబర్ నెల పనితీరు ర్యాంకులను చైర్మన్ %ఢ% మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ రెడ్డి ప్రకటించారు. ఇందులో పెద్దపల్లి జిల్లా తొలి స్థానాన్ని సాధించడం గర్వించదగిన అంశమని జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ గంగాధర్ తెలిపారు.పెద్దపల్లి డివిజన్ కంపెనీలో ద్వితీయ స్థానం, మంథని డివిజన్ తృతీయ స్థానం దక్కించుకోవడం జిల్లాకు మరింత ప్రతిష్ఠత తీసుకువచ్చింది. సబ్‌డివిజన్‌ల వారీగా ధర్మారం మొదటి, సుల్తానాబాద్ రెండో, కాల్వ శ్రీరాంపూర్ మూడో స్థానాలను సాధించాయి. ఈ విజయాలు పెద్దపల్లి జిల్లాలో పనిచేసే ప్రతి ఉద్యోగి సమష్టి కృషి ఫలితమని ఎస్.ఈ. గంగాధర్ అభినందించారు.విద్యుత్ వినియోగదారుల సమస్యలను వేగంగా పరిష్కరించడం, లో వోల్టేజ్ సమస్యలు లేకుండా అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయడం, వ్యవసాయ బావులు%-%బోర్లకు త్వరితగతిన కనెక్షన్లు ఇవ్వడం, సబ్‌స్టేషన్‌లలో సమస్యలు వచ్చిన వెంటనే ప్రత్యామ్నాయ ఫీడర్ల ద్వారా సరఫరా కల్పించడం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని ఆయన వెల్లడించారు. డివిజనల్ ఇంజనీర్లు డి. తిరుపతి, ప్రభాకర్ నేతృత్వంలో, ఎస్.ఈ గంగాధర్ మార్గదర్శకత్వంలో ర్యాంకులు సాధించినందుకు స్టాఫ్ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహంతో రాష్ట్రంలో అగ్రస్థానాలను అందుకోవాలని కోరారు.




## పోలీస్ స్టేషన్ వెంకటాపురం

పొగ మంచు పట్ల వాహన దారులు అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై వెంకటాపురం

వెంకటాపురం నవంబర్ 18 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి సతీష్ : ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో వెంకటాపురం ఎస్ఐ గారు వాహనదారులకు శీతాకాలం లో వాతావరణ పరిస్థితులు దృష్ట్యా తెల్లవారుజామున మరియు సాయంత్రం రహదారులపై దట్టమైన పొగ మంచు ఏర్పడుతుంది.పొగ మంచుతో కూడిన వాతావరణం లో ప్రయాణించడం వలన రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ఉదయం నాలుగు గంటల నుంచి ఎనిమిది గంటల వరకు మరియు రాత్రి 10 గంటల తర్వాత అవసరం లేని ప్రయాణాలు బయటకు తిరగవద్దు. మరియు వాహనాలకు హై భీం లైటింగ్ మరియు ఫాగ్ లాంప్స్ తప్పనిసరిగా ఉపయోగించాలి.వాహనదారులు ప్రధాన రహదారుల మధ్యలో పార్కింగ్ చేయరాదు. అత్యవసరమైనప్పుడు రహదారి అంచున పార్కింగ్ చేసి పార్కింగ్ మరియు హజార్డ్ లైట్లు ఆన్ చేయాలి.ముందున్న వాహనం నుండి సాధారణం కంటే మూడు రెట్లు ఎక్కువ దూరం (సేఫ్టీ డిస్టెన్స్) పాటించాలి.రహదారి దాటేటప్పుడు రెండు వైపులా పరిశీలించి దాటండి ఆకస్మికంగా రోడ్డుపై రావద్దు.కావున శీతకాలంలో పొగ మంచుతో కూడిన వాతావరణం లో రహదారులపై ప్రయాణించేటప్పుడు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నాం. అని వెంకటాపురం పోలీస్ శాఖ ఎస్సై తిరపతిరావు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ముద్దుల్వాయి మాజీ సర్పంచ్ గుండారం కిరణ్ గౌడ్ తండ్రి. రామచంద్ర గౌడ్ కు మాజీ డిప్యూటీ స్పీకర్ ఘన నివాళి.



ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి నవంబర్ 18) హవెలిఘనపూర్ మండలం ముద్దుల్వాయి మాజీ సర్పంచ్ గుండారం కిరణ్ గౌడ్ తండ్రి గుండారం. రామచంద్ర గౌడ్ ఆదివారం మరణించారు.ఈ విషయం తెలుసుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్,మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి సోమవారం ముత్తాయికోట గ్రామానికి చేరుకొని రామచంద్ర గౌడ్ పార్థీవదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం మాజీ సర్పంచ్ కిరణ్ గౌడ్ పరామర్శించి,వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని తెలిపారు.రామచంద్ర గౌడ్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని తెలిపారు.వీరి వెంట మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, పట్టణ పార్టీ కో కన్వీనర్ గడ్డమీద.కృష్ణ గౌడ్,మాజీ సర్పంచ్ కృష్ణ,మాజీ ఎంపీటీసీ శివ, నాయకులు ఫాజిల్, సోహెల్, స్వామి నాయక్ తదితరులు ఉన్నారు.



## వికలాంగులకు కాంగ్రెస్ ప్రభుత్వ హామీలు అమలు చెయ్యాలి.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 18 పలు గ్రామపంచాయతీలలో వికలాంగుల హక్కుల పోరాట సమితి కన్వీనర్ చింత వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో విస్తృత పర్యటన తుమ్మలచెరువు,జగ్గారం, అమ్మగారిపల్లి ,పాములపల్లి, కుమ్మరిగూడెం, మిట్టగూడెం, కళ్యాణపురం పలు గ్రామాలలో వికలాంగుల వద్దకు వెళ్లి ప్రత్యేక్షంగా వారి వివరాలను చేకరించి సమస్యల పైన స్పందిస్తూ ప్రభుత్వం హామీ ప్రకారం దివ్యాంగుల పెన్షన్ రూ. 4016/- నుండి రూ.6000/- లకు పెంచాలని మరియు అర్హులైన వికలాంగులకు ఇందిరమ్మ ఇల్లు,కొత్త రేషన్ కార్డులు,35 కేజీల బియ్యం, ఒంటరి మహిళలకు రూ.4000/- ఉచిత బస్సు సౌకర్యం ఆసర పెన్షన్ కొరకు దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులకు, వృద్ధులకు, వితంతులకు మహిళలకు అమలు,జరిగేలా చర్యలు తీసుకోవాలని ఈ ప్రకటన ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి సభ్యులు, తాటి. ఈశ్వరరావు, బొర్రా. భద్రయ్య, సోందే.ప్రసాద్ తెల్లం.లాలయ్య లింగస్వామి తదితరులు పాల్గొన్నారు

## ఎన్ని కేసులు పెట్టిన జైలుకు పంపిన ప్రజల పక్షాన పోరాటం ఆపను

ప్రజా గొంతుక న్యూస్ హుజురాబాద్ ప్రతినిధి రాజు కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ఆపిందో చెప్పాలిస్థానిక సంస్థల ఎన్నికల కోసమే రైతు భరోసా డ్రామా ఆడతారు హుజురాబాద్ %మీూా% క్యాంప్ కార్యాలయం లో 300 మంది లబ్ధి దారులకు చెక్కుల పంపిణి చేసిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికి కోపం ఉంటే నా మీదే చూపించండి, నా ఆడబిడ్డల మీద కాదు అంటూ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. మంగళవారం హుజరాబాద్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. హుజురాబాద్ నియోజకవర్గం లోని ఆడబిడ్డలకు చెక్కుల పంపిణీ చేయడానికి కూడా ప్రభుత్వం అడ్డు తగులుతుందని, మంత్రి కి చెప్పి చెక్కుల పంపిణీ చేయాలని చెప్పారని, దానిని తీవ్రంగా వ్యతిరేకించి గతంలోనే కోర్టు నుంచి తనకు అనుకూలంగా తీర్పు తెచ్చుకున్నానని గుర్తు చేశారు.. చెట్లను ఆలస్యం చేసేందుకు చూశారని అన్నారు. ప్రభుత్వ కార్యక్రమానికి అధికారులను రానివ్వకుండా అజమాయిషి చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలపై నిలదీస్తే తనపై కేసులు పెడుతున్నారని, ఎన్ని కేసులు పెట్టిన చివరికి జైల్లో వేసిన ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే వరకు ప్రజల తరఫున పోరాటం చేస్తానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కల్యాణ లక్ష్మి చెక్కులతో పాటు తులం బంగారం ఇస్తానని చెప్పి ఆడబిడ్డలను మోసం చేస్తున్నారని అన్నారు. కెసిఆర్ ఎన్నికల సమయంలోనే మోసపోతే గోసా పడతారు అని చెప్పిన విషయాన్ని మరోసారి గుర్తు చేశారు. ఆరు గ్యారంటీలు పక్కన



పెడితే కెసిఆర్ హయాంలో ఇచ్చిన సంక్షేమ పథకాలను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిందని, ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని అన్నారు. అసలు కెసిఆర్ అమలు చేసిన చాలా పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు నిలుపుదల చేసిందో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు ఉంటాయని, ఎన్నికల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త నాటకాలు ఆడుతారని అన్నారు. స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో రైతు భరోసా డబ్బులు వేసి ఎన్నికలకు వెళ్తారని, ఏవైనా ఎన్నికలు వస్తేనే ప్రజలకు ఇవ్వాల్సిన పథకాలు ప్రభుత్వానికి గుర్తుకు వస్తాయని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ప్రభుత్వానికి కర్రు కాల్చి వాత పెట్టేలా తీర్పు నివ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలతో పాటు పెద్ద ఎత్తున లబ్ధిదారులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






# పార్టీ పరమైన రిజర్వేషన్ల వల్ల బీసీలకు నష్టం

టి బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్ ప్రజా గొంతుక న్యూస్, (నవంబర్ 18)సూర్యాపేట:బీసీ రిజర్వేషన్లు 42% చట్టబద్ధంగా కల్పించాలి కానీ పార్టీ పరంగా ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పడం సమంజసం కాదని తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘ%శీ% రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ అన్నారు. హైదరాబాదులోని హిమాయత్ నగర్ లో సంఘం కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీసీలకు కాంగ్రెస్ అధిష్టానం పై నమ్మకం పోతుంది అని హెచ్చరించారు, కామారెడ్డి డిక్లరేషన్ మ్యానిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉండాలన్నారు ఒకవైపు రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా రిజర్వేషన్లు పెంచుతామని చెపుతుంటే రాష్ట్ర%శీ% లో మాత్రం రేవంత్ రెడ్డి సర్కార్ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి రాజకీయాలు చేయడం హేయమైన చర్యగా భావిస్తున్నాం, ఇదేవిదంగా వ్యవహరిస్తే ప్రభుత్వ నికి బీసీలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు గిరగాని బిక్షపతి గౌడ్, ఎర్ర శ్రీహరి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# అక్షిత కుటుంబానికి అండగా ఎమ్మెల్యే విజయరమణ రావు

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలం రూపు నారాయణపేట గ్రామానికి చెందిన గుర్రం అక్షిత గత నెల 24న పాము కాటుకు గురై దుర్మరణం పొందిన విషయం తెలిసిందే. ఈ విషాదకర సమయంలో బాధిత కుటుంబానికి అండగా నిలిచిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు గ్రామస్థులతో కలిసి మొత్తం రూ.2,20,000/- ఆర్థిక సహాయాన్ని సేకరించి, మంగళవారం వారి ఇంటిని సందర్శించి పోస్టాఫీస్‌లో జమ చేసిన నగదు సంబంధించిన పత్రాలను కుటుంబ సభ్యులకు అందజేశారు. అక్షిత మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేసిన ఎమ్మెల్యే, కుటుంబానికి ప్రభుత్వం ద్వారా అన్ని విధాల సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల కష్టసుఖాలకు అండగా నిలవడం తమ బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొని కుటుంబాన్ని పరామర్శించారు.



# డ్రగ్స్ రహిత సమాజంగా మార్చుకుందాం..! వెంకటయ్య గౌడ్

పెద్దపులి నాగారం గ్రామంలో మారక ద్రవ్యాల పై అవగాహన కార్యక్రమం (ప్రజాగొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 17:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వర్ మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో.. హై స్కూల్ ప్రిన్సిపాల్ వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ... మాదకద్రవ్యాల వినియోగాన్ని పూర్తిగా రూపుమాపేందుకు ఉద్యమంలా ప్రతీ ఒక్కరూ కదిలి రావాలన్నారు ..మంగళవారం పెద్దపులి నాగారం గ్రామంలో హై స్కూల్ ప్రిన్సిపాల్ వెంకటయ్య గౌడ్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ -2025. కు సంబంధించి పురపాలక సిబ్బంది మరియు మహిళా సంఘాల సభ్యుల చేత "మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ" నిర్వహించటం జరిగింది.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ,,,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశానుసారం గంజాయి,డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల వినియోగాన్ని జిల్లాలో నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామన్నారు.గంజాయి,డ్రగ్స్,అక్రమ మద్యం,నాటు సారా అమ్మకాలు,రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టామని,మాదకద్రవ్యాలను సరఫరా చేసే వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు,సిబ్బంది, సిబ్బంది పాల్గొన్నారు...




# అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదాన కార్యక్రమం.

అన్నదాన ప్రభువు : రామగారి సంతోష్ కుమార్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో, శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 18: మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయంలో శివంపేట గ్రామ వాస్తవ్యులు రామగారి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో 19 నవంబర్ నుండి 3 జనవరి వరకు మధ్యాహ్నం 1 గంట నుండి 2 గంటల వరకు ప్రతిరోజు నిర్వహించడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమం సన్నిధానం గురు స్వాములు వజ్జ శ్రీను, మరియు ఇసుగారి అరుణ్ గురుస్వాముల పర్యవేక్షణలో నిర్వహించడం జరుగుతుంది. కావున స్వాములందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని అయ్యప్ప స్వామి కృపకు పాత్రులు కావాలని కోరుచున్నారు.

# రూ.40 లక్షలతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన



శేరిలింగంపల్లి ప్రతినిధి,నవంబర్ 18 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ గౌలిదొడ్డి హ్యుందాయ్ సర్వీస్ సెంటర్ నుండి జయభేరి సహస్ర వరకు రూ.40.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే స్ట్రాం వాటర్ డ్రెయిన్ లైన్ నిర్మాణం పనులకు మంగళవారం ఎమ్మెల్యే గాంధీ, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌలిదొడ్డి ప్రాంతంలోని హ్యుందాయ్ సర్వీస్ సెంటర్ వద్ద వర్షాకాలంలో నీటి నిల్వ కారణంగా ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తుచేశారు. ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు స్ట్రాం వాటర్ డ్రెయిన్ లైన్ నిర్మాణం ప్రారంభించామని తెలిపారు. ఐటీ కారిడార్ ప్రాంతంలో జనాభా మరియు రహదారి విస్తరణ వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో, మౌలిక వసతుల అభివృద్ధిని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ నిర్మాణం పనుల పూర్తయ్యిన తర్వాత గౌలిదొడ్డిలో నీటి నిల్వ సమస్య గణనీయంగా తగ్గి ప్రజలకు పెద్ద ఉపశమనం కలుగుతుందన్నారు. శరవేగంగా విస్తరిస్తున్న గచ్చిబౌలి డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధికి ప్రతీకగా నిలుపుతున్నామని అన్ని అన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా డివిజన్ పరిధిలో శరవేగంగా అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు. సమస్యలను ఒక్కొకటిగా అధిగమిస్తూ శాశ్వత పరిష్కారం చూపుతున్నామని అన్నారు. అభివృద్ధి పనులకు నిధుల కొరత లేకుండా ఆదర్శవంతమైన గచ్చిబౌలి డివిజన్ ను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రతీ బస్తీ, కాలనీల్లో కోట్ల నిధులు వెచ్చించి మంచినీరు, రోడ్లు, కరెంటు వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు. భవిష్యత్తులో జనాభా పెరుగుదలను దృష్టిలో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చే దిశగా తమ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్, జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు ఈఈ శిరీష, ఏ ఈ రషీద్, సీనియర్ నాయకులు నర్సింగ్ నాయక్, ప్రసాద్, కిషన్, కృష్ణ, శ్రీశైలం, శ్రీను, డివిజన్ నాయకులు, వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్,కాలనీ వాసులు స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# కొండాపూర్ లో సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన

శేరిలింగంపల్లి ప్రతినిధి, నవంబర్ 18 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణమే లక్ష్యంగా పనులు చేపడుతున్నట్లు పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ తెలిపారు. మంగళవారం కొండాపూర్ డివిజన్ పరిధిలోని గోల్డెన్ తులిప్ కాలనీ లో రూ. 35 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్డు నిర్మాణ పనులకు కార్పొరేటర్లు హమీద్ పటేల్, నార్నె శ్రీనివాస్ రావులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు మంచి మౌలిక సదుపాయాలు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పీఏసీ ఛైర్మన్ గాంధీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఓదెల జూనియర్ కళాశాలలో ఆంటీ-డ్రగ్స్ ప్రతిజ్ఞ ...

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన సామూహిక ఆంటీ-డ్రగ్స్ ప్రతిజ్ఞ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ చాకిలం అమరేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు భారీగా పాల్గొన్నారు.స్టూడెంట్ కౌన్సిలర్ విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక దుష్ప్రభావాలను వివరిస్తూ, డ్రగ్‌లు జీవితాన్ని నాశనం చేసే ప్రమాదకర విషపదార్థాలని తెలిపారు. డ్రగ్‌ల నుంచి పూర్తిగా దూరంగా ఉండడం ద్వారా ఆరోగ్యవంతమైన, సురక్షితమైన భవిష్యత్తును నిర్మించుకోవచ్చని చెప్పారు.తరువాత రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి నిర్వహించిన ఆంటీ-డ్రగ్స్ ప్రతిజ్ఞలో విద్యార్థులు ఏకమనసుతో పాల్గొని, మత్తు పదార్థాలకు జీవితంలో ఎప్పటికీ చోటివ్వబోమని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అమరేందర్ మాట్లాడుతూ, యువతను రక్షించే దిశగా ఇటువంటి అవగాహన కార్యక్రమాలు అత్యంత కీలకమని పేర్కొన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, తమ కుటుంబం, సమాజం, దేశ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు.కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# కొండాపూర్ లో స్ట్రీట్ లైట్ ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిధి, నవంబర్ 18 (ప్రజాగొంతుక) : కొండాపూర్ డివిజన్ పరిధిలోని జాగృతి కాలనీ లో రూ.2 లక్షల రూపాయల అంచనావ్యయం తో నూతనంగా ఏర్పాటు సెంట్రల్ లైటింగ్ ( విభాగీ వీధి దీపాలను) కార్పొరేటర్ హమీద్ పటేల్ తో కలిసి ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వీధి దీపాల ఏర్పాటు ద్వారా కాలనీ వాసులకు రోడ్డు పై వెళ్లే వాహనాలకు చీకటి సమయంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా సాఫీగా ప్రయాణం సాగేలా విధి దీపాలు దోహదపడతాయని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. రాత్రి సమయంలో వాహన దారులకు, పాదచారులకు ఇబ్బందులు కలగకుండా తోడ్పడుతాయి అని, అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని, కొండాపూర్ డివిజన్ శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి శాయశేక్తుల కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్ట్రీట్ లైట్ డీఈ.కవిత, నాయకులు కాలనీ వాసులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యున్ని పరామర్శించిన ఎమ్మెల్యే పాయం. వెంకటేశ్వర్లు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాబూర్గంపహాడ్ మండలం ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/18 బూర్గంపాడు గ్రామం.పంచాయతీ నివాసులు ఆత్మీయులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొల్ల కోటయ్య ఇటీవల అనారోగ్య కారణంతో పరమపదించిన సందర్భంగా వారి అకాల మరణానికి చింతిస్తూ.నేడు వారింటికి చేరుకొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆత్మీయ భరోసా కల్పించిన పినపాకనియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో బూర్గంపాడు మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం19 నవంబర్2025



## కిరాణా షాపు ప్రారంభోత్సవంలో మాజీ ఎమ్మెల్యే దాసరి

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలంలోని మడక గ్రామంలో యూత్ మండల అధ్యక్షుడు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్ సోదరి నూతన కిరాణా షాపును మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వయం ఉపాధి ద్వారా ముందుకు సాగాలని సూచించారు. గ్రామాభివృద్ధిలో యువత పాత్ర కీలకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో చర్లపల్లి సురేష్, గొర్ల కుమార్, పర్శురాములు, నోముల సదారెడ్డి, తుడి సంపత్, కునారపు లింగయ్య, మ్యాకల వెంకటేష్, గుంపుల ఐలయ్య, వంశీతో పాటు పలువురు బి ఆర్ ఎస్ కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## ఆశా సేవల బలోపేతానికి నోడల్ సూపర్వైజర్లతో సమీక్ష డాక్టర్ వి. వాణిశ్రీ

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం జిల్లా అధికారుల కార్యాలయ సముదాయ భవనంలోని మినీ సమావేశ మందిరంలో ఆశ నోడల్ సూపర్వైజర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి. వాణిశ్రీ అధ్యక్షత వహించారు. అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు పురోగతిని ఈ సందర్భంగా ఆమె సమీక్షించారు. డాక్టర్ వాణిశ్రీ మాట్లాడుతూ,, ఆశా సమావేశాలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించి, నెలవారీగా వివిధ ఆరోగ్య అంశాలపై ఆశా కార్యకర్తలకు మార్గదర్శకాలు అందించాలని సూచించారు. జ్వరాల సర్వే, డ్రై డే%-%ఫ్రైడే కార్యకలాపాల్లో ఆశలు చురుకుగా పాల్గొని గ్రామీణస్థాయిలో వ్యాధి నిరోధంలో కీలక పాత్ర పోషించాలని ఆమె పేర్కొన్నారు. గర్భిణీ స్త్రీలకు తొలిదశ రిజిస్ట్రేషన్ జరిగేలా చూడటం, ఆసుపత్రి ప్రసవాలను ప్రోత్సహించడం అత్యంత ముఖ్యమని, ఈ బాధ్యతను నోడల్ సూపర్వైజర్లు సమగ్రంగా నిర్వహించాలని ఆదేశించారు. అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు కావాలంటే నోడల్ సూపర్వైజర్లు పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలని డాక్టర్ వాణిశ్రీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ బి.శ్రీరాములు, డాక్టర్ కె.వి. సుధాకర్ రెడ్డి, సి.ఎచ్.ఓ. దయామని పాల్గొన్నారు.



## స్వర్ణ, రజత పతకాలు సాధించిన ప్రభుత్వ కళాశాల విద్యార్థిని

అభినందించిన కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 18
అశ్వాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ఎస్ కె అమ్రిన్ ఈనెల 14 నుండి 16 వరకు హైదరాబాదులోని జింఖానా గ్రౌండ్ లో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడలలో జావెలిన్ త్రో లో స్వర్ణ పతకం, షాట్ పుట్ లో రజత పతకాన్ని సాధించింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నెల్లూరు శేషు బాబు అధ్యాపకులు ఆమె ప్రతిభను అభినందిస్తూ కోచ్ గిరి ప్రసాద్ మార్గదర్శకత్వంలో శిక్షణ పొందిన అమ్రిన్ కాలేజీకి గౌరవం తీసుకొచ్చిందని అన్నారు. భవిష్యత్తులో ఆమె మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శేషుబాబు, అధ్యాపకులు పాల్గొన్నారు

## -విజయ్ కు జన్మదిన శుభాకాంక్షలు




- జోగులాంబ గద్వాల జిల్లా ఈరోజు అంటే ఒక శాంతమైన చిరున వ్వు..మనసు నిండిన మంచి తనం..అం దరికీ ఆదర్శంగా ఉండే వ్యక్తిత్వం కలిగినరౌడీ హెయిర్ స్టైల్ ప్రోపరేటర్ విజయ్ కు జన్మించిన ప్రత్యేకమైన రోజు.. గౌరవంగా అభిమానంగా పిలిచే వ్యక్తిత్వం నీది..ఇప్పటి వరకు గడిచిన జీవితం కన్నా..ఇక ముందు జరిగే ప్రతిరోజు నిన్ను కొత్త విజయా ల వైపునడిపించాలి.మంచి మన సు..చెరగని చిరునవ్వు..కల్లాకపటం తెలియని వ్యక్తిత్వం..కల్మషం లేని ఆదర ణ..చెడు తలవంపు ఎరుగని మనస్త త్వం..ప్రేమభిమానాలు కురిపించే నైజం..ఇవన్నీ కలబోసే ఏకైక వ్యక్తిత్వం కలిగిన..రౌడీ హెయిర్ స్టైల్ ప్రోపరేటర్ విజయ్ కు మరొకసారి జన్మదిన శుభాకాంక్ష లుప్రేమతో మీ బ్రదర్ రామాంజనేయులు ఆలియా( చిన్న మధు) గద్వాల జిల్లా జర్నలిస్ట్.



## చెరువుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత.. ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిధి, నవంబర్ 18 (ప్రజాగొంతుక) : ప్రజలందరి భాగస్వామ్యంతోనే చెరువులకు పునరుజ్జీవనం కల్పిస్తామని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. మంగళవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో చేపట్టిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, హైడ్రా ఆధ్వర్యంలో చెరువుల పునరుద్ధరణ పరిరక్షణ చేస్తున్న సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ మానవ హారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, టిపిసిసి మీడియా, కమ్యూనికేషన్ చైర్మన్ సామ రాంమోహన్ రెడ్డి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెరువుల పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిదని అన్నారు. స్వచ్ఛంద, కార్పొరేట్ సంస్థలు, ప్రభుత్వ విభాగాలను భాగస్వామ్యం చేసి చెరువులను పునరుద్ధరించనున్నామన్నారూ. పర్యావరణానికి చెరువలే ఆదరువు అని స్పష్టం చేశారు. పర్యావరణ పరిరక్షణకు చెరువు తల్లి లాంటిదని అభివర్ణించారు. చెరువుల సుందరికరణ తో స్వచ్ఛమైన వర్షపు జల సిరులను ఒడిసిపడుద్దా మని, చెరువుల జలకళ తో గ్రామీణ వాతావరణం నెలకొల్పడమే నా ధ్యేయంగా పనిచేస్తానని, చెరువులను కాపాడితే అవి మనల్ని కాపాడుతాయని అన్నారు. జీవ వైవిధ్యం పెరుగుతుందని, పక్షులు వలసలు మొదలు అవుతాయి అని, చెరువుల సంరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అన్నారు. చెరువులను దత్తత తీసుకొని అభివృద్ధి చేసే వారు కనబడే దేవుళ్ళతో సమానం అన్నారు. నియోజకవర్గం లోని అన్ని చెరువుల రూపురేఖలు మారునని దశ దిశ మారిందని, ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు స్వచ్ఛమైన ఆహ్లాదకరమైన వాతావరణం అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. తమ్మిడి కుంట చెరువు పునర్జీవనం తరువాత సుజల జలంతో అపురూప దృశ్యకావ్యంగా ఆవిష్కృతమైతది అనడంలో ఎటువంటి సందేహం లేదని, చెరువు కట్ట చుట్టూ చెట్లు పెంచి చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో వయోవృద్ధుల సంక్షేమానికి కొత్త ఛాయలు



-కలెక్టర్ బి.ఎం. సంతోష్ చేతుల మీదుగా వాల్ పోస్టర్ల ఆవిష్కరణ జోగులాంబ గద్వాల అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరిం చుకుని ఈ రోజు జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్లను ఘనంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన పెద్దవారి సేవ, అనుభవం, కృషి సమాజానికి మార్గద ర్శకమని పేర్కొన్నా రు.ఈ నెల 12వ తేదీ నుంచి 19వ తేదీ వరకు వయోవృద్ధుల వారోత్సవ కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించబడనున్నాయి. ముఖ్యంగా 19వ తేదీ ప్రత్యేక దినంగా గుర్తించి, వివి ధ రంగాల్లో విశిష్ట ప్రతిభ కనబరిచి సమా జానికి సేవలందించిన వృద్ధులను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సన్మానించే కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సీనియర్ సిటిజన్ ఫోరం జిల్లా అధ్యక్షులు కె. మోహన్‌రావు తెలిపారు.ఈ సన్మాన కార్యక్రమంలో ఆర్టీసీ, అగ్నిమాపక సిబ్బంది, చేనేత రంగం, కుమ్మరి వర్గం, టైలర్లు, ఆదర్శ రైతులు, మత్స్యకారులు, కవులు, నాటక రంగ ప్రముఖులు, పాత్రికేయ రంగ ప్రతినిధులు తదితర అనేక రంగాల వారిని గుర్తించి గౌరవిం చనున్నట్లు పేర్కొన్నారు. వీరందరి కృషికి సామాజిక గుర్తింపు లభించేలా ఈ సన్మానం ఒక ప్రేరణగా నిలుస్తుందని తెలిపారు.19వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చనున్నట్లు వెల్లడిం చారు. దివ్యాంగులు మరియు వయో వృద్ధుల శాఖ వెల్ఫేర్ ఆఫీసర్ నేతృత్వం లో ఈ కార్యక్రమం సజావుగా సాగనున్న ట్లు అధికారులు చెప్పారు.కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సునంద, సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులు రామన్ గౌడ్, అచ్చన్న గౌడ్, పద్మయ్య మరియు పరిపాలన శాఖ అధికారి వెంకట్రావు తదితరులు పాల్గొ న్నారు.



## 1250 విద్యార్థులకు న్యూట్రిషన్ జ్యూస్ అందజేత

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం వాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆరవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్, వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట లోని మోడల్ స్కూల్ మరియు వాణి హైస్కూల్ విద్యార్థులకు 1250న్యూట్రిషన్ జ్యూస్ ప్యాకెట్స్ పంపిణీ చేయడం జరిగినది. మన రాష్ట్రంలో వాస్విక్ ఫౌండేషన్ చేస్తున్న సేవలు చాలా బాగా చేస్తున్నారని ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మరియు వాణి స్కూల్ ఉపాధ్యాయులు, వాస్విక్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ ఆముదాల భూపాల్ రెడ్డి, ఇతరులు మొదలగు వారు పాల్గొనడం జరిగింది.



## ఘనంగా చిట్టబోయిన శ్రీ రిషిక్ యాదవ్ జన్మదిన వేడుకలు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,నవంబర్ 18 :మెదక్ జిల్లా. శివంపేట మండలం గుండ్లపల్లి గ్రామ వాస్తవ్యులు చిట్టబోయిన వెంకటేష్ గారి ఏకైక పుత్రుడు చిరంజీవి శ్రీ రిషిక్ యాదవ్ గారికి రెండవ బర్త్డే సందర్భంగా తల్లిదండ్రులు కళ్యాణి వెంకటేష్ యాదవ్, ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు, బంధువులు,స్నేహితులు,పెదనాన్న సుజాత మహేందర్ మరియు గ్రామస్తులు మహేష్ యాదవ్,మల్లేష్ యాదవ్,నర్సింలు యాదవ్,బబ్బియాదవ్,రాజు యాదవ్,వెంకటేష్ యాదవ్, శేఖర్ యాదవ్ పలువురి గ్రామస్తులతో తన సొంత ఇంట్లో చిరంజీవి రిషిక్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో , మంచి ఉన్నత చదువులను చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆశీర్వదించారు.

## డ్రగ్స్ ,సైబర్ నేరాల పై అవగాహన.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వాపురం మండల ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 18: మండల కేంద్రంలో గల మెయిన్ సెంటర్ బస్ స్టాప్ (ఆటో స్టాండ్) లో స్థానిక పోలీస్ స్టేషన్ ఎ ఎస్ఐ రామచంద్రరెడ్డి ఆధ్వర్యంలో డ్రగ్స్, సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించిన. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువత మాదక ద్రవ్యాలకు (మత్తు పదార్థాలకు) బానిసలు కావద్దని వాటి బారిన పడి బంగారం లాంటి భవిష్యత్ ను నాశనం చేసుకోవద్దని ,అదే విధంగా ప్రజలు ముఖ్యంగా సైబర్ నేరాల పై అవగాహన కలిగి ఉండాలని, ఫేక్,కాల్స్ , న్యూడ్ కాల్స్ పై అప్రమతంగా ఉండాలని, తెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఓటీపీ లు చెప్పమని బ్యాంకు ఖాతాలను లూటీ చేస్తారని అలాంటి వాటిని అస్సలు నమ్మవద్దని, సైబర్ మోసాలపై అవగాహన లేని వారికి తెలిసిన వారు అవగాహన కలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది,స్పెషల్ సిబ్బంది పాల్గొన్నారు